# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com








Published from Vijayawada PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



నేడు ఏలూరులో మంత్రి నాదెండ్ల పర్యటన

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:133 | శనివారం | అక్టోబరు 04, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ

Vol.No.14 | Issue No.133 | Saturday | 04, October 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# ఎనిమిది అంతస్తుల విపరీతం

❖ తిరుచానూరులో అక్రమ కట్టడాల తుఫాన్ ❖ నిర్లక్ష్యం బహిర్గతం ❖ నిబంధనలు పక్కన పెట్టి ఎనిమిది అంతస్తులు తుడా అధికారులు కళ్ళు మూసు కున్నారా? ❖ అనుమతి లేకుండా ఆకాశమే హద్దుగా భవనం ప్రజల భద్రత ఎవరిది? ❖ అక్రమ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఎవరిచ్చారు? తుడా మౌనం పై ఆగ్రహం ❖ తిరుచానూరులో అక్రమ కట్టడాలు పెరుగుతూనే ప్రాణాలు ముప్పులో

**ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు :** తిరుచానూరు వర్షా విశ్వనాథ్ నగర్‌లో నిబంధనలను పక్కన పెట్టి భారీ భవన నిర్మాణం కొనసాగుతోంది. తుడా ఇచ్చిన అనుమతి ప్రకారం కేవలం ఆరు అంత స్తులు (గ్రౌండ్ ఆరు) మాత్రమే కట్టాలి. కానీ ప్రభావవంతుల వెన్ను పోటుతో బిల్డర్లు ఎనిమిది అంతస్తులు ఎత్తుకు భవనం కడుతున్నారు.

**పంచాయతీ, తుడా ఇద్దరూ నిర్లక్ష్యం**

స్థానికులు పంచాయతీ అధికారులను అడిగితే ఇది తుడా పరిధిలో ఉంది, మాకు సంబంధం లేదు అంటూ తప్పించుకుంటున్నారు. తుడా కార్యాలయంలో ఫిర్యాదు చేసినా,ఆరు అంతస్తులకే అనుమతి ఇచ్చాం, ఆ స్థాయిలోనే ఆపమన్నాం అని చెప్పి అసలు చర్యలు మాత్రం తీసుకోలేదు.

మిగతా 2లో

**తుడా కార్యాలయ స్పందన ఇలా**

ప్రజాభూమి ప్రతినిధులు తుడా కార్యాలయాన్ని సంప్రదించగా సహాయ ప్రణాళికాధికారి వాసు మాట్లాడుతూ మేము ఆరు అంతస్తుల వరకు మాత్రమే అనుమతి ఇచ్చాం. ఆ స్థాయిలోనే నోటీసు ఇచ్చాం అని అంగీకరించారు. అయితే ప్రస్తుతం ఎనిమిదో అంతస్తు నిర్మాణం జరుగుతున్నా ఎటువంటి తాజా చర్యలు తీసుకోలేదు. ప్రణాళికాధికారి దేవి కుమారిని ఫోన్‌లో సంప్రదించగా నేను సెలవులో ఉన్నాను అని మాత్రమే సమాధానం ఇచ్చారు. దీనిపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.









# ఆపరేషన్ సింధూర్ .. ఆయుధ డిపో పై అలజడి

❖ అల్లాడుతున్న గిరిజన గ్రామాలు గిరిజన గ్రామాలలో విస్ఫోటం ఏర్పాటు చేస్తారంటూ ఆందోళన ❖ నేవీ ఆయుధం డిపో తో మరింత భయాందోళనలు ❖ ప్రపంచ దేశాలకు విన్నవించు కుంటున్న గిరిజన వాసులు

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి కాశ్మీర్ లో జరిగిన సంఘటన గుర్తు చేసు కుంటూ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విధా నంతో గిరిజన గ్రామాలు డిపో ఏర్పాటు చేస్తే ఎట్లా ఉంటుందో ఊహించుకుంటూ ఆం దోళన చెందుతున్నారు. పాకిస్తాన్ ఆయుధ డిపోల పైన చేపట్టిన ఆపరేషన్ను గిరిజన గ్రామాలలో మరవలేక పోతున్నారు. పాకి స్తాన్ లో ఏర్పాటు చేసిన డిపోలను ఎక్కడికక్కడ వేరువేయడం, ఏ ఊరు లో నష్టం కలిగించామని ప్రసారమాధ్యమాల ద్వారా చెప్పడం ఈ ప్రాంతపు గిరిజనులు మరవలేకపోతున్నారు. ఆ ప్రాంతంలో చేపట్టిన ఆర్మీ, నేవీ ఇతర డిపోలను నేలమట్టం చేశామని గర్వంగా చెప్పడం, అదేవిధంగా పొరుగు దేశాలు మనపై దాడి చేస్తే ఎట్లా ఉంటుందో ఊహించుకుని గిరిజన గ్రామాలు ఉడికి పోతున్నాయి. కాశ్మీర్లో జరిగిన పరిస్థితి కళ్లెదుటే ప్రజలకు కనడుతున్నాయి. ప్రజల కు అనేక సమస్యలు మెదడులలో రింగులు రింగులు తిరుగుతున్నాయి.

జనవాసాల మధ్యనే బాణా సంచపెడితేనె అనేక షర తులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉంటాయి. కానీ గిరిజన గ్రామాలలో ఆయుధ డిపోలను ఏర్పాటు చేసి, గ్రామాల మధ్యన విస్ఫోటనం ఏమిటని బాధలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీలను ప్రలోభాలకు లొంగదీసుకున్నా గ్రామాలలో మాత్రం తీవ్ర

మిగతా 2లో







❖ దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ వెంటనే పునరుద్ధరించాలి ❖ పంటనష్టం అంచనా వేయండి ❖ ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

# భారీ వర్షాలకు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియా

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ ను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం సచివాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరద ప్రవాహాలపై ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు.

మిగతా 2లో

## పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయండి

2026 జనవరి కల్లా ఎడమ కాలువ పనులు పూర్తి కావాలి

ఈ ఏడాది నవంబరు నుంచే ప్రధాన డ్యామ్ పనులు మొదలు పెట్టండి

పోలవరం ప్రాజెక్టుపై జల వనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో

## ఆటో డ్రైవర్ సేవలో... పథకాన్ని నేడు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో మరో కొత్త పథకానికి కూటమి ప్రభుత్వ శ్రీకారం

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు

సభకు హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:- కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం. ...ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వనున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు.2.90 లక్షల మందికి రూ. 436 కోట్ల లబ్దిసొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669



మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తిం చారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చింది.

మిగతా 2లో

**ఆంధ్రప్రదేశ్‌లో 2026 సంవత్సరంలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు శుక్రవారం ప్రకటించింది. విద్యార్థులు పరీక్షలకు ముందుగానే ప్రణాళికతో సన్నద్ధమయ్యేందుకు వీలుగా ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై మార్చి 24 వరకు కొనసాగుతాయి.విడుదల చేసిన టైమ్‌టేబుల్ ప్రకారం, ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23న, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24న మొదలవుతాయి**

## అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీల ఆసక్తి

సచివాలయంలో మంత్రి నారాయణతో భేటీ అయిన మలేషియా ప్రతినిధులు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అ మ రావ తిలో రాబోయే ఐదేళ్లలో 6వేల నుంచి 10 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు మలేషి యా కంపెనీలు ఆసక్తి కనబరిచాయి.ఈ నెల ఒకటో తేదీ నుంచి మలేషియా బృందం అక్కడి మంత్రి, ఎంపీతో కలిసి అమరావతిలో పర్యటిస్తుంది..పర్యటనలో భాగంగా మలేషియా ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు...ఆ తర్వాత సచివాల యంలో వారితో భేటీ అయ్యారు...ఈ భేటీలో మలేషియాలోని సెలాంగార్ స్టేట్ ఎక్స్ కో మంత్రి పప్పారాయుడు,క్లాంగ్ ఎంపీ గనబతిరావ్, మలేషియా - ఆంధ్రా బిజినెస్ చాంబర్ ప్రతినిధులు,పలు ప్రయివేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు..అమరావతి అభివృద్దికి భారత్ తో కలిసి పనిచేస్తామని మలేషియా మంత్రి పప్పారాయుడు తెలిపారు...

మిగతా 2లో

# కొండలను పిండి చేస్తున్న క్వారీ యజమానులు

❖ అధికారుల ఉదాసీనత,నిర్లక్ష్యం అండదండలతోనే.. ❖ ముడుపులకు అలవాటు పడ్డ అధికారులతోనే ఇలా.. ❖ రాత్రికి రాత్రి సమయంలో అధిక సంఖ్యలో అక్రమ తరలిస్తున్న వైనం ❖ కాలుష్యం తో ఆసుపత్రి పాలవుతున్న ప్రజలు

**ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి :** అనకాపల్లి మండలంలో అక్రమంగా కొండలను పిండి చేస్తున్నారు మైనింగ్ మాఫియా వారు. గడిచిన ప్రభుత్వంలో ఎలా అయితే అక్రమ క్వారీలు నిర్వహించారో దానికి దీటుగా ఇప్పుడు కూడా కొంతమంది రాజకీయ నాయ కులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా ప్రభు త్వానికి ఆదాయానికికూడా గండి పడుతుంది.


మిగతా 2లో





## సంపాదకీయం

# తెలంగాణ టీడీపీ.. ఇంతకు మించిన అవకాశం ఉందా?




తెలంగాణలో టీడీపీ బలపడాలని ఎప్పటి నుంచో కేడర్ కోరుకుంటోంది. అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ కూడా ఈ విషయంలో తరచూ ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. తెలంగాణలో పార్టీ విస్తరణకు టైమ్ కేటాయిస్తామని చెబుతూనే ఉన్నారు. అయితే, రోజులు గడుస్తున్నాయని కానీ, ఆ సమయమే ఇంతవరకు ఇవ్వడం లేదని కార్యకర్తలు నిట్టూరుస్తున్నారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైనందున ఇప్పుడైనా తమ గోడు పట్టించుకోవాలని అధినేత చంద్రబాబుకు విన్నవిస్తున్నారు పసుపు దళం కార్యకర్తలు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం బలమైన స్థితిలో ఉండటానికి తెలంగాణ ప్రాంతమే కారణమని విశ్లేషణలు ఉన్నాయి. ఆది లాబాద్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో టీడీపీ ఘనమైన విజయాలను అందుకుంది. అయితే రాష్ట్ర విభజన తర్వాత ఈ బలం చెల్లాచెదురైంది. చాలా వరకు కేడర్, లీడర్ ఇతర పార్టీల్లో చేరిపోయారు. కానీ, ఖమ్మం, నల్లగొండ వంటి సరిహద్దు జిల్లాలతోపాటు హైదరాబాద్ నగరంలో టీడీపీ కేడర్ ఇప్పటికీ కొనసాగుతోంది. నాయకుడు లేకపో యినా పార్టీ ఆవిర్భావం నుం చి పెంచు కున్న అభిమానంతో పార్టీని అంటిపెట్టుకుని కొనసాగుతున్నారు. ఇలాంటి వారు గత ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో వెనక్కి తగ్గడం లేదు.ఇక ఏపీలో నాలుగోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో పార్టీ విస్తరణకు సమయం కేటాయించాలని అధినేత చంద్రబాబును పలుమార్లు కలిసిన తెలంగాణ కేడర్ కోరుతూ వస్తోంది. చంద్రబాబు సైతం వీలున్నప్పుడు ఎన్టీఆర్ భవన్‌కు వస్తానని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే బాల క్రిష్ణ లేదా మంత్రి లోకేశ్ సతీమణి బ్రాహ్మణికి తెలంగాణ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్లు వినిపించాయి. కానీ, ఏపీలో పార్టీ అవసరాల దృష్ట్యా ఇన్నాళ్లు తెలంగాణపై పెద్దగా ఫోకస్ చేయలేదు చంద్రబాబు. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి కూడా నేతలు అధిష్టానంపై ఒత్తిడి చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ లోగానే స్థానిక ఎన్నికలకు శంఖారావం మోగడంతో టీడీపీ కార్యకర్తలు పోటీకి సై అంటున్నారు.ఈ నెల 9 నుంచి వచ్చేనెల 11 వరకు తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. మూడు విడతలుగా పంచాయతీలకు, రెండు విడతలుగా జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో బలం ఉన్న చోట పోటీకి టీడీపీ కార్యకర్తలు ఆసక్తి చూపుతున్నట్లు చెబుతున్నారు. తమకు మద్దతుగా అధిష్టానం నిలవాలని కోరుతున్నారు. పార్టీ ప్రోత్సహిస్తే ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో కొన్ని స్థానాలను కైవసం చేసుకునే సత్తా చూపుతామని కార్యకర్తలు ఒత్తిడి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. క్షేత్రస్థాయిలో బలం నిరూపించుకునే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే వాస్తవ బలం కూడా తేటతెల్లం అవుతుందని, ఆ తర్వాత పార్టీ విస్తరణ ప్రణాళికను రచించొచ్చని కొందరు సీనియర్లు సూచిస్తున్నారు. అయితే దీనిపై అధినేత చంద్రబాబు మాత్రమే నిర్ణయం తీసుకోవాల్సివుందని అంటున్నారు.

# ఆపరేషన్ సింధూర్ , ఆయుధ డిపో పై అలజడి

మొదటిపేజీ తరువాయి

వ్యతి రేకత వస్తుంది. ఇప్పటికే ఆ పార్టీలతో మా ట్లాడటం ఈ పార్టీలతో మాట్లాడామని ప్రచా రం చేయడం, గ్లోబల్ ప్రచారంతో గిరిజన గ్రామాలలో నిద్ర పట్టని రాత్రులు గడుపుతున్నారు. ఆయుధ డిపో అంటూ వస్తే, తమ జీవన విధానం మారిపోతుందని, ఇప్పటికే పోలవరం ప్రాజెక్టుతో అన్నీ కోల్పోయామని వాపోతున్నారు.ఏజెన్సీ ప్రాంతాలతో పాటు జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్, 30 సెక్షన్ విధించి భూములు ఏ విధంగా తీసుకుంటారంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్బంధాలు విధించడం, ఆందోళనలు అడ్డుకోవడం, ఎంతవరకు సబబని ఈ ప్రాంతపు గిరిజనులు వాపోతున్నారు. తమ భూములు తీసుకోవడానికి ఇంతగా ఇబ్బంది పెడుతున్నారు. రేపు తమ జీవన పరిస్థితి ఎలా ఉంటుందో నని



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేవీ డిపో అంటే పూర్తిగా 145 సెక్షన్ విధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి గిరిజన గూడాలను ఏం చేద్దాం అనేది తెలియని పరిస్థితి.

" నేవీ డిపో ఏర్పాటుకు గ్రామాలలో ప్రజలను చైతన్య పరచాలి "

ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేసే పరిశ్రమల పైన, వివిధ యూనిట్లు పైన, ఆయుధ డిపో పైన గిరిజన గ్రామాలలో ముందు వాటి గురించి వివరించవలసిన అవసరం ప్రభుత్వం పైన ఎంతైనా ఉంది. అటుగా అడుగులు వేయకుండా, నిర్బంధంగా భూములు కావాలి అంటూ ప్రకటన మీద ప్రకటన గుప్పించడం, జనవరి మాసంలోనే శంకుస్థాపన చేస్తామని భీష్మించు కూర్చోడం ఎంతవరకు సబవు అని గిరిజన గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలలో కూర్చుని ప్రకటన ఇవ్వడంతో ఆందోళన మరింత ఉధృతమైంది. ఇదే కూటమి గతంలో ఏర్పాటు లేదని చెప్పి ఇక్కడ శంకుస్థాపన చేస్తామంటే ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

"ఆయుధం డిపో పైన ప్రపంచ దేశాలకు వినతి"

జీలుగుమిల్లి మండలం ఏజెన్సీలో వంక వారి గూడెం పంచాయతీలో తక్షణమే నేవీ ఆయుధ కర్మాగారం డిపో నిలిపివేయాలని జాతీయ, అంతర్జాతీయ, ఐక్యరాజ్యసమితి మరియు యునైటెడ్ నేషనల్ మానవ హక్కుల కమిషన్, స్విట్జర్లాండ్ దేశాలకు ఫిర్యాదు చేస్తున్నారు.



# కొండలను పిండి చేస్తున్న క్వారీ యజమానులు

మొదటిపేజీ తరువాయి

ఇక్కడ బోర్ బ్లాస్టింగ్ లు జరుగుతున్న అటు విజిలెన్స్ అధికారులు కానీ మైనింగ్ శాఖ అధికారులు కానీస్థానిక పోలీసులుకూడా వీటిని అరికట్టడంలో విఫలమయ్యారనే ఆరోపణలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. మైనింగ్ పర్మిషన్ 4 హెక్టర్లు తీసుకుని ఆ అనుమతుల పేరుతో అనేక హెక్టార్లలో కొండలను తవ్వేస్తున్నా అధికారులకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. రోజుకి అధిక లోడుతో వేల లారీలతో రామిటీరియల్ తరలిస్తున్నారంటే అనుమతులు ఏ విదంగా ఉన్నాయి ... అవినీతి ఏ మేర సాగుతుందో అది చూసిన వారికి ఇట్టే అర్థం అయిపోతుంది. ఇక్కడ పిక్క ఆడిన క్రషర్ బుగ్గి దూలిని పిలిచి స్థానిక ప్రజలు కిడ్నీ వ్యాధులతో ఆసుపత్రిలో చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. ఎక్కువగా మార్టూరు. బౌల్వాడ. దర్జీ కాలనీ. కొంచంగి,కొండ్రం, గ్రామ ప్రజలు అనేక రకాల శ్వాస కోస వ్యాధులతో బాధపడుతున్న ఇటు నాయకులకు గాని అటు అధికారులు గానీ పట్టించుకోకపోవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా ఆయా శాఖ అధికారులు జరుగుతున్న మైనింగ్ పై దర్యాప్తు జరిపించి పలువురు ప్రజలు ఆరోగ్యానికి బాసటగా నిలవాలని అధిక సంఖ్యలో ప్రజలు కోరుతున్నారు


# ఎనిమిది అంతస్తుల విపరీతం

మొదటిపేజీ తరువాయి

**తుడా నిబంధనల ప్రకారం తప్పనిసరి షరతులు**

ఖాళీ ప్రదేశం (సెట్‌బ్యాక్‌లు) కనీసం ఆరు మీటర్ల ఖాళీ ప్రదేశం అన్ని వైపులా వదలాలి. అగ్ని భద్రత ఆరు మీటర్ల వెడల్పు మార్గం, అగ్ని మాపక దళ అనుమతి, స్ప్రింక్లర్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్లు తప్పనిసరి. వాహన పార్కింగ్: ప్రతి 50 చదరపు మీటర్ల నిర్మాణానికి ఒక వాహన పార్కింగ్ కల్పించాలి.

నిర్మా ణ భద్రత భూకంప నిరోధక రూపకల్పనతో, అర్హత గల ఇంజినీరు నుండి భద్రతా ధ్రువీకరణ పొం దాలి. పర్యావరణ ప్రమాణాలు వర్షపు నీటి సంగ్రహకూపాలు, మలినజల శుద్ధి కేంద్రం, సౌరశక్తి విని యోగం తప్పనిసరి. అక్రమ నిర్మాణం అనుమతి మిం చి కడితే అది చట్టవిరుద్ధమే. వెంటనే పనులు ఆపివేయాలి, అవసరమైతే కూల్చివేయాలి.



**స్థానికుల వేదన**

ప్రమాదం జరిగితే మాకు ప్రాణహాని. అగ్నిప్రమాదం వస్తే బయటపడే మార్గమే లేదు అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి వెళ్తే ఇది తుడా పరిధిలో ఉందని తప్పించుకుంటుంది. తుడా వద్ద ఫిర్యాదు చేస్తే నోటీసు ఇచ్చామని చెబుతారు. మరి మా రక్షణ ఎవరూ చూడరా? అని ప్రశ్నిస్తున్నారు. అనుమతి మించి కడుతున్న భవనంపై తుడా ఎందు కు కఠిన చర్యలు తీసుకోవడం లేదు? అగ్ని భద్రత లేకుండా ఇంత ఎత్తైన భవనం కడితే రేపు ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అధికారుల నిర్లక్ష్యం వల్ల తిరుచానూరులో అక్రమ కట్టడాలు మామూలైపోతున్నాయా? అని వాపోతున్నారు .

**ప్రజల డిమాండ్...**

అక్రమ భవనంపై వెంటనే పనులు ఆపివేయడం, కూల్చివేత చర్యలు తీసుకోవాలి. తుడా అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరగాలి.

తిరుచానూరులో జరు గుతున్న అన్ని అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దళం ఏర్పాటు చేయాలి. ప్రజల భద్రత కోసం అగ్ని భద్రతా ప్రమాణాలు, నిర్మాణ భద్రతా నిబంధనలు కఠినంగా అమలు చేయాలి. తిరుచానూరులో జరుగుతున్న ఈ అక్రమ కట్టడాలపై తుడా అధికారులు వెంటనే చర్య లు తీసుకోవాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# భారీ వర్షాలకు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియా

మొదటిపేజీ తరువాయి

సమీక్షకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరయ్యారు. ప్రస్తుతం ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గొట్టా బ్యారేజి, తోటపల్లి బ్యారేజీ పరిధిలో భారీ ఎత్తున వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ముఖ్య మంత్రికి వివరించారు. ఒడిశాలోని వేర్వేరు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వంశధార నదికి 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా మూడు జిల్లాల్లో నలుగురు మృతి చెందినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఒకరు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రస్తుతానికి వర్షం లేదని... అయినా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో ఆయా నదుల్లో వరద ఉందని అధికా రులు సీఎంకు వివరించారు. వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యు త్తును వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సర ఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని సీఎం సూచిం చారు. వరద కారణంగా నీట మునిగిన పంటను కూడా లెక్కించి పంట నష్టం అంచనాలను తయారు చేయాలన్నారు. అదే సమయంలో వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు గానూ రిజర్వాయర్లను నీటితో నింపాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను మానవీయ కోణంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

# ఆటో డ్రైవర్ సేవలో... పథకాన్ని నేడు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది.హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధివాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్ద మొత్తంలో ఉపశమనం కలిగించింది. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగింది. ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థఅర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది

# పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయండి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జలసంఘం, నిపుణుల కమిటీ నుంచి ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులపై అనుమతులు తీసుకుని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు జారీ చేశారు. డయాఫ్రం వాల్ మొత్తం 63,656 క్యూబిక్ మీటర్లకు గానూ 37,302 క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. బట్రస్ డ్యామ్ పనులు వందశాతం పూర్తి అయినట్టు తెలిపారు. వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా 74 శాతం మేర పూర్తైనట్టు సీఎంకు తెలియచేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ప్రధాన డ్యామ్ ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనుల్ని నవంబరు 1 నుంచే ప్రారంభించాలని.. 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే సొరంగాల నిర్మాణం, ఎడమ కాలువకు అనుసంధానం చేసేలా అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్, కేఎల్ బండ్ లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఎడమ కాలువను 2026 జనవరి నాటికల్లా అనకాపల్లి వరకూ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు పరిహార, పునరావాసాన్ని నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.పోలవరం వద్ద పర్యాటక ఆకర్షణలు దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరం వద్ద పర్యాటకులను ఆకర్షించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు నుంచి భద్రాచలం, పాపికొండలు, దిగువన ధవళేశ్వరం వరకూ వివిధ ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కనెక్టివిటీ కింద ఐకానిక్ రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానించేలా చూడాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్టీజీఎస్‌కు అనుసంధానించాలని సూచించారు. వచ్చే వర్షాకాల సీజన్‌లోగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కే.విజయానంద్, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు మలేషియా కంపెనీల ఆసక్తి

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా మలేషియాలో తెలుగు మూలాలు ఉన్న పారిశ్రామిక వేత్తలకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ ప్రాజెక్ట్ ల గురించి మంత్రి నారాయ ణకు వివరించారు...ప్రధానంగా ఐదు కీలక సెక్టార్ లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయి.ఎడ్యుకేషన్,టూరిజం-హాస్పిటాలిటీ,ట్రేడ్ అండ్ కామర్స్,రియల్ ఎస్టేట్(టెక్నాలజీ ట్రాన్స్ ఫర్,అభివృద్ధి,మౌళిక వసతులు కల్పన),తెలుగు సంస్కృతి,సంప్రదాయాలకు చెందిన వివిధ ప్రాజెక్ట్ ల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు.అమరావతిలో మెడికల్ యూనివర్శిటీ ఏర్పాటుకు మలేషియాలోని సైబర్ జయ యూనివర్శిటీ ముందుకొచ్చింది...అలాగే ఫైవ్ స్టార్ హోటల్స్ ఏర్పాటుకు బెర్జయ(BERJAYA) గ్రూప్ ముందుకొచ్చింది. ప్రపంచంలో టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతి...మంత్రి నారాయణఅమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నారాయణ మలేషియా ప్రతినిధులకు వివరించారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రణాళికాబద్దంగా అమరావతి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు... ఇప్పటికే 51 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయి,పనులు కూడా ప్రారంభమయ్యాయని,నిర్ధేశిత గడువులతో నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామన్నారు.




## దసరా ...విజయవాడ దుర్గమ్మకు టీటీడీ పట్టువస్త్రాలు సమర్పణ

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరపున ప్రతి ఏటా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం సంప్రదాయం. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల మధ్య ఉన్న ఈ ఆధ్యాత్మిక బంధాన్ని ఈ అర్పణ చాటిచెబుతుంది.శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో టి. టి. డి దేవస్థాన తరుపున ఎక్స్-అఫీషియో సభ్యులు రామచంద్ర మోహన్, టీటీడీ సభ్యులు ఎన్. సదాశివ రావు తమ కుటుంబంతో కలిసి దుర్గమ్మ దేవాలయానికి చీర, పట్టు వస్త్రాలు సమర్పించారు.టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు సుచిత్ర యల్లా, ట్రస్ట్ సభ్యులు అనుగోలు రంగశ్రీ, తమ్మిశెట్టి జనక దేవి.. టీటీడీ ఉద్యోగులైన సూపరింటెండెంట్ సూర్యనారాయణ మరియు ఇతర సిబ్బందితో కలిసి దుర్గమ్మ గుడికి చీర, పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు.టి. టి. డి ఆధ్వ ర్యంలో పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి దుర్గమ్మకు సమర్పిస్తారు. విజయదశమికి ముందు వచ్చే శుభ దినాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ అలంకరణ కోసం సమర్పించిన పట్టుచీరను అమ్మవారు ధరించి భక్తులకు దర్శనమివ్వడం ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ సంద ర్భంగా, టీటీడీ అధికారులు అమ్మవారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తారు.ఈ సంప్ర దాయం రెండు దేవస్థానాల మధ్య ఉన్న ధార్మిక బంధాన్ని ప్రతిబింబించడమే కాకుం డా, రెండు పుణ్యక్షేత్రాల భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ అర్పణ ద్వారా, తిరుమల శ్రీవారి దీవెనలు విజయ వాడ దుర్గమ్మ సన్నిధానంలో కూడా నిలిచి ఉంటాయని భక్తులు విశ్వసిస్తారు. దుర్గ గుడి తరపున ఈఓ శీనా నాయక్, కొత్త చైర్మన్ బొర్రా రాధాకృష్ణ టీటీడీ అధికారులకు ఆల య మర్యాదలు ఏర్పాటు చేసి, ఆశీర్వచనం చేయించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

సామాన్యులు, రుణ గ్రహీతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద్రవ్య విధాన సమీక్షలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. కీలకమైన రెపో రేటును ప్రస్తుతం ఉన్న 5.5 శాతంగానే యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్య విధాన కమిటీ నిర్ణయాలను వెల్లడించారు. దీంతో ఇప్పట్లో గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్లు (ఈఎంఐలు) తగ్గే అవకాశం కనిపించడం లేదు.

## ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ 3శాతం పెంచిన కేంద్రం

న్యూఢిల్లీ : పండుగల సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యో గులకు చెల్లించే కరవు భత్యం (డీఏ)ను మరో మూడు శాతం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమై నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై కేంద్ర కేబినెట్ త్వరలోనే తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన విడుదల చేయనుంది.ఈ పెంపునకు కేబినెట్ ఆమోద ముద్ర వేస్తే, మొత్తం డీఏ 55 శాతం నుంచి 58 శాతానికి చేరుకుంటుంది. ఈ ఏడాది డీఏను పెంచడం ఇది రెండోసారి కావడం గమనార్హం. మార్చి నెలలో ప్రభుత్వం ఇప్పటికే 2 శాతం డీఏను పెంచింది. తాజా పెంపు నిర్ణయాన్ని ఈ ఏడాది జులై 1 నుంచే వర్తింపజేయనున్నారు. దీంతో ఉద్యోగులకు మూడు నెలల బకాయిలు కూడా అందనున్నాయి. సాధారణంగా, వినియోగదారుల ధరల సూచీ (CPI) ఆధారంగా ప్రభుత్వం ఏటా రెండు సార్లు డీఏను సవరిస్తుంటుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుంచి ఉద్యోగులకు ఉపశమనం కల్పించేందుకు ఈ భత్యాన్ని అందిస్తారు. తాజా పెంపు వల్ల లక్షలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆర్థికం గా లబ్ధి చేకూరనుంది. ఉదాహరణకు, రూ.60,000 ప్రాథమిక వేతనం (బేసిక్ పే) ఉన్న ఉద్యోగికి ప్రస్తుతం డీఏ రూపంలో రూ.33,000 అందు తుండగా, కొత్త పెంపు తర్వాత అది రూ.34,800కి పెరుగుతుంది.ఇదిలా ఉండగా, ఉద్యోగుల వేతన సవరణ కోసం ప్రభుత్వం 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ కమిషన్ సిఫార్సుల మేరకు భవిష్యత్తులో జీతాలు, ఇతర అలవెన్సులపై స్పష్టత రానుంది. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతన సంఘం సిఫార్సులు అమల్లోకి వచ్చాక, ప్రస్తుత డీఏను బేసిక్ పేలో విలీనం చేసి సున్నాకు రీసెట్ చేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.





## దక్షిణ కొరియాలో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

**నాలుగో రోజు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు,వివిధ మల్టీ నేషనల్ కంపెనీల సీఈవోలతో సమావేశం**
**సియోల్ తరహా విధానాలను ఏపీలో అమలుచేసేందుకు ఆసక్తి చూపిన మంత్రి నారాయణ**
**ఫ్యూచర్ సిటీస్ లో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్,రోబోటిక్ టెక్నాలజీ వినియోగంపై అధ్యయనం**

దక్షిణ కొరియా/అమరావతి.. అమరావతితో పాటు రాష్ట్రంలో స్మార్ట్ సిటీల అభివృద్ధిలో సియోల్ తరహా విధానాలను అమలుచేసేలా మంత్రి నారాయణ ఆసక్తి కనబర్చారు.సుస్థిర నగరాల అభివృద్దిని అధ్యయనం చేయడంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం కొరకు దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు మంత్రి నారాయణ...మొదటి మూడు రోజులు ఏపీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తో కలిసి దక్షిణ కొరియాలో పలు ప్రముఖ కంపెనీలను సందర్శించి ఆయా కంపెనీల సీఈవోలతో భేటీ అయ్యారు..అలాగే ఏపీ ఈడీబీ ఆధ్వర్యంలో జరిగిన పార్టనర్ షిప్ రోడ్ షోలో పాల్గొని పారిశ్రామికవేత్తలను ఏపీకి రావాల్సిందిగా ఆహ్వానించారు..బుధవారం ఉదయం సియోల్ సమీపంలోని కోయెక్స్ లో (COEX)జరుగుతున్న స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పో 2025 ను సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు తో కలిసి సందర్శించారు.వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్,సియోల్ మెట్రోపాలిటన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఈ ఎక్స్ పో జరుగుతుంది..ఫ్యూచర్ సిటీస్ లో AI(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్),రోబోటిక్ టెక్నాలజీ థీమ్ తో జరుగుతున్న ఎక్స్ పోకు ప్రపంచ వ్యాప్తంగా 200 నగరాల నుంచి 300 ప్రముఖ కంపెనీలు,60,000 మంది హాజరయ్యారు...భవిష్యత్ స్మార్ట్ సిటీల నిర్మాణం,సుస్థిర ప్రజా జీవనంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలని దానిపై ఎక్స్ పోకు హాజరైన కంపెనీలు తమ టెక్నాలజీని ప్రదర్శించాయి.రోబోటిక్ టెక్నాలజీతో తయారుచేసిన వివిధ పరికరాలను మంత్రి నారాయణ పరిశీలించారు.నెక్స్ట్ జనరేషన్(తరువాతి తరం)హ్యుమనాయిడ్ రోబోట్ ల తయారీ,వినియోగంపై పలు కంపెనీలు ప్రదర్శనలు ఇచ్చాయి..

ఫ్యూచర్ సిటీస్ లో ఎదురయ్యే వాతావరణ మార్పులను తట్టుకునేలా అవసరమైన సాంకేతికను ఏఐ ద్వారా ఏ విధంగా అమలుచేయవచ్చనే దానిపై మంత్రి నారాయణకు ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు..ఏపీలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది..ఇదే ఎక్స్ పో లో సిటీ నెట్ సీఈవో చాంగ్ జే బక్(chang jae - bok) తో మంత్రి నారాయణ సమావేశమయ్యారు.ప్రపంచంలోని పలు పట్టణాల్లో సస్టైయినబుల్ సిటీస్ డెవలప్ మెంట్ లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు కలిసి పనిచేస్తుంది...ఆంధ్రప్రదేశ్ లోనూ పర్యావరణహితమైన సంపూర్ణ పట్టణాభివృద్ధికి ఏపీకి సహకరించాలని ఆ సంస్థ సీఈవోను కోరారు మంత్రి నారాయణ.మధ్యాహ్నం కున్హ్ వా(KUN-HWA)ఇంజినీరింగ్ అండ్ కన్సల్టింగ్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ హాంగ్ క్యుంగ్ ప్యో( Hong Kyung Pyo),గ్లోబల్ థీమ్ పార్క్ రిసార్ట్ హోల్టింగ్స్(GTRH) ఛైర్మన్ ఫిలిప్ యున్ తో సమావేశమయ్యారు.స్మార్ట్ సిటీలు,వేస్ట్ టు ఎనర్జీ,గ్లోబల్ థీమ్ పార్క్ అభివృద్ధిపై చర్చించారు.కున్హ్ వా ఇంజనీరింగ్ & కన్సల్టింగ్ కో., లిమిటెడ్ కొరియా యొక్క ప్రముఖ బహుళ జాతి సంస్థల్లో ఒకటి.టౌన్ ప్లానింగ్,ఇన్ ఫ్రాస్ట్రక్చర్,ఎన్విరాన్ మెంటల్ సస్టైయినబలిటీ వంటి ప్రాజెక్ట్ ల్లో కీలక పాత్ర వహిస్తుంది..ఇప్పటివరకూ ఈసంస్థ పదివేల ప్రాజెక్ట్ లను పూర్తి చేసింది...50కి పైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.నీటి సరఫరా,సీనరేజి ట్రీట్ మెంట్,విద్యుత్,ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్,హైవేలు,విమానాశ్రయాలు, ట్రాన్స్ పోర్ట్,బ్రిడ్జిలు,రివర్ ఫ్రంట్ అభివృద్ది వంటి ప్రాజెక్ట్ లను ఈ సంస్థ చేపడుతుంది..ఏపీలో భవిష్యత్ నగరంగా రూపుదిద్దుకోనున్న అమరావతిలో ప్రాజెక్ట్ లు చేపట్టేందుకు కున్హ్ వా సంస్థ ఆసక్తి కనబరిచింది.మరో సంస్థ గ్లోబల్ థీమ్ పార్క్ రిసార్ట్ హోల్టింగ్స్(GTRH) కూడా అమరావతికి వచ్చేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది..

టూరిజం,ఎంటర్ టైన్ మెంట్ రంగాల్లో ఈ సంస్థ అగ్రగామిగా ఉంది...వినోదభరితమైన పార్కులు,పర్యాటకులను ఆకర్షించేలా భారీ స్థాయిలో రిసార్టుల నిర్మాణం ఈ సంస్థ చేపడుతుంది..ఆ తర్వాత సియోల్ సమీపంలో ని పాంగ్యో లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను మంత్రి నారాయణ సందర్శించారు... పర్యావరణ హితంగా చెత్త నుంచి విద్యుత్ ను తయారుచేస్తున్న ఈ ప్లాంట్ లో అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నారు...సియోల్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉత్పత్తయ్యే ఘన వ్యర్థాలను ఇక్కడ 1000 డిగ్రీలకు పైగా వేడిలో తగులబెట్టడం ద్వారా విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు..ఇదే సమయంలో పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా అత్యంత పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు..ఏపీలోనూ ఇప్పటికే రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లు నిర్వహణలో ఉండగా...కొత్తగా మరో ఆరు ప్లాంట్ల ను ఏర్పాటు చేస్తోంది ప్రభుత్వం...ఏపీలో మున్సిపాల్టీలను డంపింగ్ యార్డ్ రహితంగా మార్చేలా ముందుకెళ్తుంది...సియోల్ లో ఉపయోగిస్తున్న టెక్నాలజీని ఏపీలో కొత్తగా నిర్మించే ప్లాంట్లలో వినియోగించే ఆలోచనలో ఉన్నారు మంత్రి నారాయణ.






## ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్గా బెస్త శ్రీనివాసులు ఎంపిక



ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్లో బెస్త సంక్షేమాన్ని అభివృద్ధి చేసుకొనుటలో భాగంగా నామినేటెడ్ పదవుల భర్తీలో ధర్మవరం నియోజకవ ర్గానికి చెందిన ధర్మవరం పట్టణంలోని బెస్త శ్రీనివాసులు (జనసేన పార్టీ) తరపున నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బెస్త సంక్షేమ అభివృద్ధికి తాను నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న భూమిరెడ్డి ఉమాదేవి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో మారుతి హాల్ రోడ్డు సమీపంలో కొలువై ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారి గురువారం విజయదశమి సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి అమ్మవారి మూలవిరాట్ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలం తా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. పూజల అనంతరం అర్చకులు అమ్మవారి ఆశీర్వచనం ,తీర్థ ప్రసాదా లను అందజేసారు. అంతకుముందుగా కమిటీ మహిళలు ఆమెను దుశ్శాలువాతో,పూలహారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, ముచ్చుమర్రి మహేష్ పాల్గొన్నారు.

## జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయం సమీపంలో ఉన్న జమ్మి చెట్టుకు జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయదశమి పురస్కరించుకొని జమ్మి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. జమ్మి చెట్టు కు పూజలు చేస్తే అష్టైశ్వ ర్యాలు సుఖ సంతోషాలు కలుగుతాయి అన్నారు. జమ్మి చెట్టుకు పూజలు చేస్తే సత్యనారాయణ స్వామికి చేసినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల టిడిపి ఇంచార్జ్ విశ్వనాథరెడ్డి, పులివెందు ల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్ యాదవ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు




ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అని తగ్గింపు చేయడం పట్ల, ఇందులో భాగంగా మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తో పాటు టిడిపి ఇంచార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో 25వ వార్డులో జిఎస్టి తగ్గింపు పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిత్యావసర వస్తువులు ఎలక్ట్రికల్ వస్తువులు డాక్టర్ పరికరాలపై ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని, కొనుగోలు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. అంతేకాకుండా జిఎస్టి శాతం ప్రకారమే వ్యాపారస్తులు అమ్మకాలు జరపాలని తెలిపారు. ప్రభుత్వం జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనివల్ల చిన్న చిన్న వ్యాపారస్తులకు ఎంతో లాభం చేకూరుతుందని తెలిపారు. వస్తువులు కూడా చౌకగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఓ విజయభాస్కర్, టిడిపి నాయకులు చీమల రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర భారీ వర్షాలు - వరద పరిస్థితులపై హెూం మంత్రి అనిత సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరదల ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో NDRF, SDRF, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రజలు తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు. విపత్తుల సంస్థ నుంచి హెచ్చరిక సందేశం వచ్చిన వెంటనే ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు.

## రైతులు ఎవరు బ్లాక్ మార్కెట్లో ఎరువులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు

### ఎర్రబల్లె సొసైటీలో రైతుల సంక్షేమం కోసం ఎరువుల పంపిణీ ప్రారంభం

### ప్రారంభించిన మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



రైతులు ఎవరు బ్లాక్ మార్కెట్లో ఎరువులు కొనాల్సిన అవసరం లేదని,ఎర్రబల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని యూరియా, డి ఏ పి, పొటాష్, తదితర కాంప్లెక్స్ వంటి ఎరువులు సమృద్ధిగా అందుబాటులో తెచ్చినట్లు సొసైటీ అధ్యక్షుడు సంటిమిరెడ్డి ఈశ్వర్ రెడ్డి అన్నారు. విజయదశమి సందర్భంగా నల్లపురెడ్డి పల్లెలోని సొసైటీ కార్యాలయంలో ఎరువులు పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, మార్కె ట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్ యాదవ్, ఓబుల్ రెడ్డి లు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు అవసరా ల నుదృష్టిలో ఉంచుకొని ఇకనుంచి సొసైటీ ద్వారా సమయానికి ఎరువులు అందించడం జరుగుతుంది. ప్రభుత్వ మార్గదర్శకల ప్రకారం అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరు బ్లాక్ మార్కె ట్లో ఎరువులు కొనాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి రైతుకు సరిపడా పరిమాణంలో ఎరువులు అందించడం జరుగుతుంది అని తెలిపారు. రైతులు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, సంఘం వద్దకు తీసుకువచ్చి ప్రభుత్వ మార్గదర్శకల ప్రకారం బిల్లు చెల్లించి ఎరువులు తీసుకుని వెళ్ళవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, జయరాం రెడ్డి సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్ రావ్ డిమాండ్

ప్రజాభూమి, అనంతపురము



దీర్ఘకాలంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఏఐఎల్ యు)– రాష్ట్ర, జిల్లా శాఖల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎల్ యు ఆధ్వర్యంలో అనంతపురం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఐలు(ఏ ఐ ఎల్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం చెలించాల్సిన మాచింగ్ గ్రాంట్ రూ.9,00,000లకు పెంచాలిఅలాగే, ప్రభుత్వం నుంచి రావాల్సిన డెత్ బెనిఫిట్స్ బకాయిలను మృతి చెందిన సుమారు 1175 మందికి వెంటనే చెలించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, సామాన్య ప్రజలకు ప్రభుత్వం కల్పించిన ఎన్టీఆర్ భరోసా ఆరోగ్య పథకాన్ని న్యాయవాదులకు కూడా వర్తింపజేయాలని కోరారు. అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు 10 వేలు రూపాయలు స్టయిఫండ్ వెంటనే ఇవ్వాలని, న్యాయవాదులకు ఇళ్ళ పట్టాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, జూనియర్ న్యాయవాదుల కోసం న్యాయ మిత్ర పథకం కింద ప్రతి నెలా ఇచ్చే శిక్షణ భృతిని పెంచుతామని న్యాయవాదులకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఆల్ ఇండియా లాయర్ యూనియన్ (ఐలు) దశల వారిగా ఉద్యమాలు చేపడుతుందని ఎన్.మాధవరావు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి మెమోరాండాలు సమర్పిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా న్యాయస్థానాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని నిర్ణయించడమైనది ఇందులో భాగంగా విజయవాడలో రాష్ట్రస్థాయి ధర్నా చేపట్టాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు అధ్యక్ష కార్యదర్శులు వీరమాసప్ప, సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు ఈ. ప్రసాద్, నాగరాజు, కమిటీ సభ్యులు నాగభూషన్, శ్రీనివాస్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యను పట్టించుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎక్కడ
- పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల (లింగాల )



చీనీ రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని పులివెందుల నియోజ క వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం లింగాల మండలంలోని చిన్నకుడాల గ్రామంలో ఉన్నచీని రైతులను ఆయన కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంత ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో చీనీ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. కనీసం చీని రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతే రాజు అనే విధంగా పరిపాలన చేసి, రైతులను ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు రైతులను పట్టించుకోవడంలేదని విమ ర్శించారు. అమరావతిలో ఉన్న రైతుల నుంచి భూములు లాక్కొని ప్లాట్ వేసుకొని అమ్ముకుంటు న్నారని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలం చెందాడని ఆరోపించారు. చీని కాయలకు ధర లేక రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు అన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రైతుల ఆత్మహత్యల్లో ప్రథమ స్థానంలో ఉండడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రస్తుత పాలకులు ప్రజల ఓట్లతో గెలిచి ఉంటే ప్రజల పైన బాధ్యత ఉండేదని అన్నారు. ఓట్ల చోరీతో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిందన్నారు . కాబట్టే ప్రజలను పట్టించు కోవడం లేదన్నారు. ఇప్పటికైనా రైతాంగం నుంచి చీని పంటను, అరటిపంట ను, ఇతర పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైతుల సమస్యలపై అసెంబ్లీలో, పార్లమెంటులో మాట్లాడేందుకు వెళ్లకపోవడం విడ్డూరమన్నారు. రైతుల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూముందుంటుంది అన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమములో లింగాల మండలాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, పులివెందుల నగర అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి,జిల్లా కార్యదర్శి జి .రమేష్, వినయ్,ఆదిల్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ రసూల్ మనవరాలి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు స్టీల్ క్యారియర్ల (గృహెూపకరణాలు) పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల



క్రమశిక్షణ గల కార్యకర్తగా, నిరంతర శ్రామికుడిగా, ప్రజలకు నిత్యం అందుబాటులోఉంటూ, విలువల తో కూడిన వ్యక్తిగా, ముఖ్యంగా వైఎస్ కుటుంబ విధేయుడిగా, సేవాతత్పరుడిగా, అందరి మన్నన లు చూరగొన్న ఓతూరు రసూల్ విలక్షణమైన ప్రజానేత అని, ఆయన సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు. నూర్ భాషా కార్పొరేషన్ మాజీ రాష్ట్ర చైర్మన్ ఓతురు రసూల్ మనవరాలు ఓతూరు ఐరా మూడవ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో రసూల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిన్నప్ప తదితరులు ఐరా జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందిం చారు. అనంతరం రసూల్ ఆర్థిక సహాయంతో 20 మంది దివ్యాంగులకు గృహెూపకరణాలైన స్టీల్ క్యారియర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రసూల్ ను వికలాంగుల నెట్వర్క్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, నాయకులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాం గుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వైయస్సార్ సిపి నాయకులు దేరంగుల చంద్రమౌళి, సంపత్, రామాంజనేయరెడ్డి, అంజనప్ప, ఏసేపు పాల్గొన్నారు.

## గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై సమావేశం

### అడ్మినిస్ట్రేటివ్ అధికారిని ఖతిజు న్ కుప్రా

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై సమావేశమును అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఖతిజున్ కుప్రా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఖతిజున్ కుప్రా మాట్లాడుతూ, సమాజంలో భ్రూణ హత్యలు,లింగ నిర్ధారణ వలన ఆడ శిశువుల జననాల రేటు గణనీయంగా పడిపోతున్నదని తెలిపారు. దీనిని నివారించుటకు ప్రభుత్వం వారు పీసీ..పి ఎన్ డి టి యాక్ట్ 1994 ని తీసుకొనిరావడం జరిగినదని తెలిపారు. ఈ చట్టం మేరకు లింగ నిర్ధారణ నేరమని , డివిజన్ పరిధిలో లింగ నిర్ధారణ చేసినట్లు ఫిర్యాదులు అందితే అలా లింగ నిర్ధారణ చేసిన సదరు ఆసుపత్రులు/స్కానింగ్ సెంటర్ల పై వెంటనే కఠిన చర్యలు తీసుకోనబడునని వారు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఈ విషయమై ఆకస్మిక తనిఖీలు నిర్వహించవలెనని తెలిపారు. ఈ సమావేశం లో డివిజన్ పరిధిలో గల వైద్య శాఖ అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు , తహశీల్దార్లు ,రోటరీ క్లబ్ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం జరగకుండా అడ్డుకుంటున్న వైసీపీ

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం జరగకుండా వైసీపీ అడ్డుకుంటుందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ "2024 ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లే ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పిన.. ఇప్పటికి అదే కూరత్ర్వాన్ని కొనసాగిస్తుంది వైసీపీ. నా బీసీలు, నా ఎస్టీలు, నా ఎస్సీలు అంటూ గొప్పలు చెప్పుకునే వైసీపీ స్థానిక సంస్థల్లో అన్న ఎన్టీఆర్ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాలకు 34 శాతం రిజ్వరేషన్లు కేటాయిస్తే.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దానిని 24 శాతానికి కుదించింది. ఈ కుదింపుతో దాదాపు 16,800 మంది రాజ్యాంగ పదవులకు దూరం అవ్వటానికి జగన్ రెడ్డి కారణం అయ్యాడు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 26 మంది బీసీలను హత్య చేసి, 750 మందిపై తప్పుడు కేసులు, 2,500 మందిపై దాడులు జరిగాయి. జగన్ రెడ్డి పాలనలో ప్రపంచం అంతా కూడా కరోనాతో బాధపడితే.. ఆంధ్ర రాష్ట్రం మాత్రం ఇటు కోవిడ్ %-% 19తో, అటు జగన్ %-% 19తో సతమతమైంది. తెలుగుదేశం పార్టీ జెండాను బలంగా మోశాడనే కారణంతో తోట చంద్రయ్యకు వైసీపీ ప్రభుత్వం చేసిన దాష్టికం అంతాఇంతా కాదు. వైసీపీ నాయకులు కౄరంగా, అతి కిరాతకంగా నడిరోడ్డు మీద బండరాళ్లతో హతమార్చిన ఘటనను గుర్తు తెచ్చుకుంటే కన్నీరు వచ్చే పరిస్థితి. అదే చంద్రయ్య కుటుంబానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారికి న్యాయం చేయాలనే ఆలోచనతో చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు శాసనమండలిలో బిల్లును ప్రవేశపెట్టింది. వైసీపీ ఎమ్మెల్సీ బోత్స సత్యనారాయణ ఆ కుటుంబంలో ఎవరికి కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల్సిన ఇవ్వకూడదని చెప్పి ఆయన ఖండించిన తీరు ఎంతో హేయంగా ఉంది. నా బీసీలు, నా ఎస్సీ, నా ఎస్టీలు అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డే బోత్స సత్యనారాయణతో ఇలా మాట్లాడించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. చంద్రయ్య బీసీ వర్గానికి చెందిన వారు కాబట్టే ఈ బిల్లు వ్యతిరేకించాడని చాలా స్పష్టంగా కనిపిస్తుంది. శాసనమండలి సాక్షిగా బీసీల ప్రగతిని జగన్ రెడ్డి డైరెక్షన్ లో బోత్స సత్యనారాయణ అడ్డుకున్నది వాస్తవం కాదా..? జగన్ రెడ్డి పెత్తందారి పోకడలు ఈ సంఘటనల ద్వారా సుస్పష్టంగా కనిపిస్తున్నాయి. బీసీల ప్రగతిని అడ్డుకున్న వైసీపీకి రాజకీయ సమాధి కట్టేది బీసీలే అని గుర్తు పెట్టుకోవాలి. అనాటి నుంచి ఈనాటి వరకు బీసీల పట్ల జరుగుతున్న దాష్టికానికి ప్రయత్నిస్తున్న వైసీపీ తీరును రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ గమనిస్తున్నారు

## ఎస్టీ (ఎరుకల)ల పై దాడి చేసిన అగ్రవర్ణాలకు చెందిన దోషులను అరెస్టు చేయాలి

### - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి,జగ్గంపేట




రంగవల్లి నగర్ కాలనీ లోకి అక్రమంగా చొరబడి, ఏరుకల కులానికి చెందిన వారిపై దాడి చేసి, కులం పేరుతో దూషిస్తూ, కొట్టి, చిత్రహింసలు పెట్టిన అగ్రవర్ణాలకు చెందిన వారిని అరెస్టు చేయాలని, ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం మండల తహశీల్దార్ మరియు మెజిస్ట్రేట్ కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రంగవల్లి నగర్ కాలనీ , ఎస్టి ఎరుకల కులానికి చెందిన దేగల రాంబాబు, దేగల నాగేశ్వరరావు, దేగల దుర్గ లు కూలి నాలి చేసుకుని జీవిస్తుంటారని, ఎటువంటి నిర్ధారణ లేకుండా దొంగతనం నెపంతో రామవరం గ్రామం అగ్రవర్ణాలకు చెందిన అడబాల సాయి, అడబాల అయ్యప్ప, దివిటీల శివ, ముమ్మిడివరపు వీర వెంకటరమణ, అడబాల పవన్ అనే వ్యక్తులు అర్ధరాత్రి పదిన్నర సమయంలో రామవరం శివారు రంగవల్లి నగర్ లో అక్రమంగా చొరబడి, దౌర్జన్యంగా ఎరుకల కులానికి చెందిన కుటుంబాలపై దాడి చేశారన్నారు, కులం పేరుతో దూషిస్తూ మహిళలలని కూడా చూడకుండా కొట్టి , చిన్నపిల్లలను భయభ్రాంతులను చేసి, ఆడపిల్లలను అసభ్యకరంగా మాట్లాడుతూ దాడి చేశారన్నారు. దేగల రాంబాబు, దేగల నాగేశ్వరరావు, దేగల దుర్గను కాలర్ పట్టుకుని ఈడ్చుకుంటూ రామవరం లోని ముమ్మిడివరపు వెంకటరమణ ఇంటిదగ్గరకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టారన్నారు. అనంతరం పోలీసులను పిలిపించుకుని, పోలీసులతోపాటు స్టేషన్కు తీసుకొచ్చారన్నారు. పోలీసులు ఎటువంటి ప్రాథమిక ఎంక్వయిరీ చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించి, ముగ్గురును కొట్టి, నేరం ఒప్పుకోమని బలవంతం చేశారన్నారు. నైట్ అంతా స్టేషన్లో బంధించి భయభ్రాంతులు చేశారని అన్నారు. దీనిపై మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ న్యాయ విచారణ చేపట్టి, ఎస్టీల పై దాడులు చేసిన అగ్రవర్ణ దోషులను తక్షణమే అరెస్టు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి,ఎస్టీలకు రక్షణ కల్పించి , న్యాయం చేయాలని మండల మెజిస్ట్రేట్ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వి. రాజబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రమ ఆర్. దుర్గాదేవి, భద్రాది సోమరాజు తదితరులు నాయకత్వం వహించారు. బాధితులు, బాధితుల బంధువులు సన్నిహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

**శనివారం , 4 అక్టోబర్, 2025**


## అభివృద్ధిలో రాకెట్ వేగంతో దూసుకుపోతున్న మండూరు సొసైటీ బ్యాంకు

### మండూరు పంచాయతీకి గ్రీన్ వెహికల్ అందించిన మండూరు బ్యాంక్ అధ్యక్షులు శివమణి గౌడ్



ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో మండూరు విశాల సహకార పరపతి సంఘం సొసైటీ బ్యాంకు అభివృద్ధిలో దూసుకుపోతుందని రైతుల సంక్షేమం, రైతులకు అవసరమైన రుణాల అందజేత, సీజనకు రైతులు అవసరమైన ఎరువులు అందజేత, పంచాయతీలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ మండూరు సొసైటీ బ్యాంకు ఆదర్శంగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ యువ నేత, మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్ అన్నారు. పెదవేగి మండలం మండూరు గ్రామంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర , మన గ్రామం స్వచ్ఛత అనే కార్యక్రమంలో భాగంగా మండూరు విశాల సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి గ్రీన్ వాహనాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, సోదరులు టిడిపి నేత చింతమనేని విష్ణు ఆధ్వర్యంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ లు వెలవెల నాగరాజు, రాజారావు, మండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గారపాటి వాసులతో కలిసి మండూరు బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్ గ్రీన్ వాహనాన్ని పంచాయతీకి వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో బలుసు సుజన్, బలుసు లోకేశ్వరరావు, సొసైటీ బ్యాంకు కార్యదర్శి ప్రసాదరావు సిబ్బంది ఉన్నారు. రైతులుకి అవసరమైన ఎరువులు ముందస్తుగానే మండూరు విశాల సహకార పరపతి సంఘం గోడౌన్ లో సిద్ధంగా ఉంచడం జరిగిందని రైతులకు ఎప్పుడు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మండూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు శివమణి గౌడ్ అన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్లు అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అమృతం.




ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

రోగులకు చేసే సేవలు పూర్తి బాధ్యతాయుతంగా ఉండాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పిజే అమృతం అన్నారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ లకు పలు సూచనలు చేశారు. ల్యాబ్ టెక్నీషియన్లు రోగులుపట్ల ప్రేమ, అనురాగాలు, మర్యాదతో వ్యవహరించాలని తెలిపారు .ల్యాబ్ టెక్నీషియన్ ల పాత్ర చాలా కీలకమని వారు చేసే పరీక్షల ద్వారా రోగి ఏ వ్యాధితో బాధపడుతున్నాడో గుర్తించగలమని డాక్టర్ పీజే అమృతం సూచించారు. స్థానిక ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ల్యాబ్ టెక్నీషన్స్ సమావేశంలో మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ అంకితభావంతో పనిచేసి ప్రాథమిక ఆరోగ్యంద్రాలకు మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎక్కువ రక్త మరియు మూత్ర పరీక్ష చేసి జిల్లా గ్రేడింగ్ ను పెంచాలని, రక్త పరీక్ష గదులు పరిశుభ్రంగా ఉండాలని, రక్త పరీక్ష చేసే పరికరాలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని ఆదేశించారు . జిల్లా మలేరియా అధికారి పి పి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్నురక్త పరీక్షలలో అశ్రద్ధ చూపించకుండా ఖచ్చితమైన పరీక్షలు నిర్వహించాలన్నారు డెంగ్యూ మలేరియా పరీక్షలు ఎక్కువగా చేసి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. వర్షాకాలంలో జ్వరాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి రక్తపోతలు ఎక్కువగా తీసి లక్ష్యాలను చేరుకోవాలని, మలేరియా కేసులు పట్ల తగు ఫాలోఅప్ పరీక్షలు నిర్వహించాలని , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రిపోర్ట్స్ పరిశీలించి తక్కువ రక్తపోతల సేకరించిన ల్యాబ్ టెక్నీషియల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు హెల్త్ సూపర్వైజర్ , నాగమల్లేశ్వరరావు హెల్త్ అసిస్టెంట్స్, మేక శ్రీనివాసరావు, రామకృష్ణ సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ కరుణ కుమారి మరియు ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా మరమ్మత్తుల నిమిత్తం నిలుపుదల

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

పెదపాడు మండలం, పెదపాడు సెక్షన్ పరిధిలో గల 33/11 కె.వి వట్లూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కేవి - ఏపీ ఎఫ్ ఫీడర్ అడ్డు ఉన్న చెట్లు తొలగించేందుకు, లైన్ల మరమత్తులు నిమిత్తము శని వారము ఉదయం 07.00 గంటల నుండి 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని పెదపాడు ఎలక్ట్రికల్ సబ్టేషన్ అయ్యి ఎడ్లపల్లి రాంబాబు తెలిపారు. అందువలన వట్లూరు సబ్ స్టేషన్ పరిధిలో గల వట్లూరు గ్రామం రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును అని తెలియజేయుచున్నాము.

## పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుకు సంబంధించిన అనుమతులను సింగిల్ విండో పద్ధతిలో తక్షణమే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామికవాడలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, సింగిల్ విండో పద్ధతిపై పరిశ్రమల ఏర్పాటుకు తక్షణ అనుమతులు, రాయితీలు కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సముద్ర నాచు పెంపకానికి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం నాగాయలంక వంటి తీర ప్రాంతంలో స్థలం కేటాయింపు చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం ఆర్డీవోకు సూచించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ, అగ్నిమాపక శాఖ అధికారి ఏసురత్నం, జిల్లా పంచాయతీ, విద్యుత్ త్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

### ఆలయ చైర్మన్ గా పాలడుగు వెంకట రమాదేవి రాజేంద్రప్రసాద్

### హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మేయర్ నూర్జహాన్



ప్రజాభూమి ఏలూరు

భగవంతునికి, భక్తులకు అనుసంధానంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానాన్ని విశేషంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నూతన ధర్మకర్తల మండలిపై ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అలాగే ప్లాస్టిక్‌పై నిషేధాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ఆలయాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేలా ఆలయ చైర్మన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు నగరానికి మకుటాయమానంగా నిలిచే రామచంద్రరావుపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దసంఖ్యలో కూటమి నాయకులు,కార్యకర్తలు, భక్తులు,అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో ఆలయ పరిసరాలు నిండిపోయాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి నూతన ధర్మకర్తల మండలికి సరికొత్త తరహాలో దిశానిర్దేశం చేయడంతో పాటూ ప్లాస్టిక్ నిషేధంపై వారికి సరికొత్త ప్రణాళిక నిర్దేశించారు. రామచంద్రరావు పేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం కళ్యాణ మండపంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పాలడుగు వెంకట రమాదేవి, ఇతర ధర్మకర్తలు ప్రమాణస్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, ఇతర ధర్మకర్తలతో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం ధర్మకర్తల మండలికి పెద్ద ఎత్తున పోటీ ఏర్పడిందని,అయితే కూటమి నాయకులందరూ సహకరించడంతో భక్తిభావం కలిగిన వారికి ధర్మకర్తల మండలిలో అవకాశం కల్పించినట్లు చెప్పారు. విశిష్టమైన రోజుల్లో ఆయా ఆలయాల్లో సామాన్యులకు దైవదర్శనం త్వరగా జరిగేందుకు ముఖ్యుల దర్శన వేళలను కుదించాలని ఆయన సూచించారు. ఆర్టీసి విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ దైవ చింతన కలిగిన వారికి ఆలయాల పాలక మండళ్లలో అవకాశాలు కల్పించినందుకు ఎమ్మెల్యే బడేటి చంటికి అభినందనలు తెలిపారు. శ్రీవారి వారసునిగా నాల్గోవసారి ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన ఈతకోట శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ భక్తులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఆలయ నూతన చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సేవచేసుకునే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే బడేటి చంటికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, రాజేంద్ర ప్రసాద్ దంపతులను ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు,ఇతర ప్రముఖులు సత్కరించారు. అలాగే నాల్గోవసారి ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన ఈతకోట శ్రీనివాసరావుకు అభినందనలు వెల్లువెత్తాయి. మిగిలిన ధర్మకర్తలను కూడా పలువురు సత్కరించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, డిప్యూటి మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానీ,మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి రేణుక, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, డివిజన్ ఇంచార్జ్ పిల్లారిశెట్టి సంధ్య,పలువురు కూటమి నాయకులు,నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం...ఎంపీ మహేష్ యాదవ్

### జిల్లాలో ఆటో డ్రైవర్ సేవలో లబ్ధిదారులు10,655 మంది...ఎంపీ మహేష్ యాదవ్.




ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆదాయం తగ్గితే ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో వారిని ఆదుకునేందుకు తీసుకువచ్చినదే "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం అన్నారు ఎంపీ మహేష్ యాదవ్. ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక సాయం అందించే పథకం ప్రారంభం సందర్భంగా ఎంపీ మహేష్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది దసరా పండగ సమయం అని, కొద్ది రోజుల్లో దీపావళి పండుగ కూడా రాబోతోందని, ఈ పండుగల సమయంలో ఆటో డ్రైవర్ల, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అక్టోబర్ 4 నుంచి "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభించిందన్నారు ఎంపీ. గతంలో వైసిపి ప్రభుత్వం "వాహన మిత్ర" పథకం పేరుతో పదివేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇచ్చేదనీ, అదే సమయంలో జరిమానాల పేరుతో అంతకు రెట్టింపు ఆటో డ్రైవర్ల నుంచి వసూలు చేసేదన్నారు. కానీ ఇప్పుడు అలాంటి వేధింపులు ఏమి లేవని చెప్పారు. ఏ రోజు ఆటో నడపకపోయినా ఆ రోజు ఇంట్లో పూట గడవని పరిస్థితుల్లో నిరంతరం కష్టపడుతూ బతికే వృత్తి ఆటో డ్రైవింగ్ అని, ఆటో డ్రైవర్లలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉంటున్నారని, వీరికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అందించే 15 వేల ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు ఎంపీ మహేష్ కుమార్. ఇటీవల కూటమి ప్రభుత్వం "శ్రీ శక్తి" పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి తీసుకురావడం జరిగింది. దీనివల్ల ఆటోలో వెళ్ళే ప్రయాణికుల సంఖ్య కొంత తగ్గితే ఆటో డ్రైవర్లకి నష్టం జరుగుతుందేమో అనే ఉద్దేశంతో, వీరిని కూడా ఆదుకోవాలని భావించిన ముఖ్యమంత్రి ఒక్కొక్క ఆటో డ్రైవర్ కి 15 వేల రూపాయలు చొప్పున సాయం అందిస్తానని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చినట్లుగానే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు సాయం అందిస్తున్నారని, ఇందులో మన ఏలూరు జిల్లా నుంచి 10,655 మందికి లబ్ధి పొందుతున్నారని, వీరిలో 9,193 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉన్నారన్నారు. ఈ సాయానికి గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏలూరు జిల్లా ఆటో డ్రైవర్ల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులైన ఆటో డ్రైవర్ల తరపున ఎంపీ మహేష్ యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళన కార్యక్రమాలు..

### గోడ పత్రిక ఆవిష్కరణ..



ప్రజాభూమి ఏలూరు

రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె తీవ్రతరం చేసిన సందర్భంగా 6వ తేదిన అనగా సోమవారం విశాఖపట్నంలో తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపు ఇచ్చారు, అలాగే 8 తేదీన తిరుపతి కార్పొరేట్ కార్యాలయం మరియు 13 వ తేదీన జరిగే ఛలో విజయవాడ, 15 తేదీ నుంచి నిరవధిక సమ్మె ను విజయవంతం చేయాలని కోరారు. డిస్క%శీ%జేఏసీ నేతలు భూక్యా నాగేశ్వరరావు,తురగా రామకృష్ణ మాట్లాడుతూ కంపెనీ పరిధిలోని అన్ని జిల్లాల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు యం.రమేష్, యస్ నరసింహారావు, పి.శ్రీనివాస్, కె.కృష్ణ కుమార్, జి.నాగేశ్వర రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన జిఎస్ టి తో రెడీ మేడ్ దుస్తుల పై ధరలు తగ్గింపు: ఎంపీడీఓ బి కృష్ణమోహన్

ఆచంట, ప్రజాభూమి ప్రతినిధి




స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వస్త్రరంగంలో జిఎస్ టి రేట్లు తగ్గింపు వ్యాపారులకు,వినియోగదారులకు కలిగే ప్రయోజనం అంశం పై ఎంపీడీఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బి.కృష్ణమోహన్ ట్లాడుతూ వస్త్ర రంగంలో ముఖ్యంగా రెడీ మేడ్ దుస్తుల పై నూతన జిఎస్ టి రేట్లు తగ్గింపు వలన నగదు అదా అవుతుందన్నారు. అంతేకాకుండా రోజువారి ఉపయోగించే అనేక వస్తువులపై జీఎస్టీ 0% లేదా 5% ఇప్పుడు ప్రధానంగా రెండు పన్ను స్లాబులు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్లు వలన మహిళా సాధికారతకు వారి కుటుంబ భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా నిత్యవసరాలు, ప్యాకేజ్డ్ ఫుడ్, డైరీ అండ్ బేకరీ, ఆరోగ్య సంరక్షణ హెల్త్ కేర్, బేబీ డైపర్స్, సానిటరీ నాప్కిన్స్, ప్రయాణం చేయటంలోనూ హొటల్స్ లో బస వంటి వాటిలో జీఎస్టీ తగ్గింపు ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తదనంతరం పాలకొల్లు వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్ ఉషా సత్య దేవి మాట్లాడుతూ వ్యాపారులు జి ఎస్ టి ఫలాలు వినియోగదారులకు బదలాయించాలన్నారు. కార్యక్రమం అవగాహనలో భాగంగా కొన్ని దుస్తులు ప్రదర్శించారు. ఈ సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతి నిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అంటూ రైతులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ



ప్రజా భూమి కుక్కునూరు

మండల కేంద్రమైన కుక్కునూరులో భారీ ఎత్తున సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ట్రాక్టర్లతో రైతులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖ జెడి అబీబ్ భాషా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ప్రతి వ్యవసాయంత్రం పరికరాలపై తగ్గుదల సబ్సిడీ లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఆధునిక యంత్రాలను వాడుకోవడం ద్వారా సమయం వ్యయం ఆదా అవుతుందని మంచి దిగుబడులు సాధించవచ్చు అని వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కన్నాపురం ఏడి బుల్లి బాబు కుక్కునూరు తహసీల్దార్ రమేష్ బాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పిఎస్ఎన్ నరసింహ ఏవో బాలాజీ జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిసెట్టి యుగంధర్ కూటమి నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర పెట్రోలియం కమిటీలో ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ యాదవ్

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల వ్యవహారాలను పరిశీలించే పార్లమెంటు స్థాయి సంఘాలను లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా పునర్వ్యవస్థీకరించారు. పెట్రోలియం, సహజవాయువుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ నియమితు లయ్యారు. రైల్వే స్థాయి సంఘం చైర్మన్ గా సీఎం రమేష్, పట్టణాభివృద్ధి వ్యవహారాల స్థాయి సంఘం చైర్మన్ గా టిడిపి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు మరోసారి కొనసాగింపు లభించింది. కీలకమైన పెట్రోలియం సహజ వాయువుల స్థాయి సంఘంలో ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్ తో పాటు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరికి కూడా చోటు దక్కింది. ఈ మేరకు వివిధ పార్లమెంటరీ కమిటీలకు సభ్యులను నియమించిన విషయాన్ని తెలియచేస్తూ పార్లమెంటరీ సెక్రటరీ జనరల్ కెఎస్ సోమశేఖర్ జాబితా విడుదల చేశారు. గతంతో పోల్చితే ఈసారి కేంద్ర ప్రభుత్వంలో వివిధ కమిటీలలో టీడీపీకి ఎక్కువ ప్రాధాన్యం లభిస్తుండటం విశేషం. ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం లో వచ్చిన తర్వాత చింతలపూడి పట్టణం లో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. చింతల పూడిని-ఐ లవ్ యు- చింతలపూడిగా మారుస్తాం అని అన్నారు. మినీ బస్టాండ్ లో బస్సులను నిలుపుదల చేయాలని స్వయంగా చింతల పూడి లో బస్సు ఎక్కి డ్రైవర్లకు,ఆర్టీసీ అధికారులకి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కోసం సహకరించిన దాతలను ఎం ఎల్ ఎ రోషన్ ఘనముగా సన్మానించారు. నగర పంచాయతీ కమిషనర్ ఎ .రాంబాబు, నాలుగు మండలాల పట్టణాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఎక్కి డ్రైవర్ కు ఆదేశాలు ఇస్తున్న ఎం ఎల్ ఎ రోషన్ కుమార్

### మినీ బస్టాండ్ ,సులభ కాంప్లెక్స్, సెంటర్ లైటింగ్ ప్రారంభించిన ఎం ఎల్ ఎ



ప్రజా భూమి (చింతలపూడి) ఏలూరు జిల్లా ప్రతినిధి

ఇరవై సంవత్సరాల తర్వాత పట్టణవాసుల కల కూటమి ప్రభుత్వం తో సాధ్యం అయ్యిందని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి పట్టణంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు సెంటర్ లైటింగ్,ప్రయాణికుల కొరకు మినీ బస్టాండ్,సులభ కాంప్లెక్స్ లను ప్రారంభించారు. చింతలపూడి పట్టణం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి వివిధ అధ్భివృద్ధి పనులు విజయవంతంగా ముగించుకుని ప్రారంభోత్స వాలతో అభివృద్ధికి నోచుకుంటు న్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి హయంలో చింతలపూడి పట్టణం లో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం లో వచ్చిన తర్వాత చింతలపూడి పట్టణం లో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. చింతల పూడిని-ఐ లవ్ యు-చింతలపూడిగా మారుస్తాం అని అన్నారు. మినీ బస్టాండ్‌లో బస్సులను నిలుపుదల చేయాలని స్వయంగా చింతల పూడిలో బస్సు ఎక్కి డ్రైవర్లకు,ఆర్టీసీ అధికారులకి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కోసం సహకరించిన దాతలను ఎం ఎల్ ఎ రోషన్ ఘనముగా సన్మానించారు. నగర పంచాయతీ కమిషనర్ ఎ .రాంబాబు, నాలుగు మండలాల పట్టణాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, కోనసీమ 5
శనివారం , 4 అక్టోబర్, 2025

## పలు సమస్యలపై రామవరం పంచాయతీ కార్యాలయంలో మెమొరాండం



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండలంలోని రామవరం పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో పలు సమస్యలపై సిపిఎం బృందంతో పాటు ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ కారం. బుచ్చమ్మ చేతులమీదుగా అధికారులకు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మూడు నెలలుగా వరదలు వస్తూపోతూ ఉండటంతో ప్రజలు పనులు లేక నానా ఇబ్బందులు పడ్డారని, వారికి తక్షణమే బియ్యం నిత్యవసర సరుకులు తో పాటు విపత్తుల నష్టపరిహారం అందించాలని ఆమె కోరారు. అలాగే సెప్టెంబర్ నెల 20వ తారీకు నుంచి రహదారులు నిలిచిపోవడంతో భద్రాచలం వద్ద మూడో హెచ్చరిక దగ్గరలో వరద ప్రవహించిందని, రైతులు వరి పంట వేయటంతో వారం రోజులుగా పొలాలలో నుండి వరద తగ్గకపోవడంతో వరి కుళ్ళిపోయి పనికి రాకుండా పోయిందని, అధికారులు వరి పొలాలను సర్వే చేసి నష్టం వివరాలను పై స్థాయి అధికారులకు తెలియపరచి నష్టపరిహారం అందించేలాగా కృషి చేయాలని అన్నారు. గోదావరి నదికి వచ్చిన వరదల కారణముగా విపత్తుల నిర్వహణ శాఖ ద్వారా, ఉపద్రవలు సంబవించినప్పుడు ప్రజలకు కనీసంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయము అందించుటకు కృషి చేయాలని, ప్రతి కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు అందించాలనీ, ఈ డ్రాపు చేసి రబీ పంటకు అవసరమైన. విత్తనాలు, ఎరువులు, మరియు రెండవవిడత అన్నాధాత సుఖీభవ పథకమును అర్హులైన రైతు కుటుంబాలకు అందంచంటకు స్థానిక వ్యవసాయ సహాయక అధికారి, స్థానిక వీఆర్వో సోరవ తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, సిపిఎం పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అర్థగంట పాటు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కారం సుందరయ్య, వడ్లది రమేష్, నాయకులు కుంజా నాగిరెడ్డి, ఆసు. లక్ష్మయ్య, సుధీర్, రైతులు, గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సామాన్యుల సమస్యల పరిస్కారమే లక్ష్యం గా ప్రజాదర్బార్

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – సామాన్యులకు అండగా ఉండేలా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తీర్చిదిద్దామని, ఎవరైనా వచ్చి తమ సమస్యలపై ఇక్కడ వినతులు సమర్పించవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సుమారు 132 మంది తమ వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణరెడ్డి, గుత్తుల రాంబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు పలువురు మంత్రులకు ఆహ్వానం

### కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పలువురు మంత్రులకు ఆహ్వానం అందజేత



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – ఈనెల 10వ తేదీ నుంచి జరగనున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలకు పలువురు మంత్రులను దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు శుక్రవారం స్వయంగా కలుసుకుని ఆహ్వానాలను అందజేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డిని ఆయన స్వగృహంలో కలుసుకొని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర కార్మిక, బాయిలర్లు, ఐఎంఎస్ శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు సవిత, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎస్ సిఆర్పి, ఎన్ఆర్ఐ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ లకు ముదునూరి వెంకటరాజు, నల్లం సూర్య చక్రధర్ రావులు ఆహ్వాన పత్రికలను స్వామివారి చిత్రపటాలను అందజేసి సాధారంగా బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికారు.

## ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

నేడు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సజావుగా ఏర్పాట్లు చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 11:00 గంటలకు విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి అనుగుణంగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో సంబంధిత శాసనసభ్యులతో సమన్వయం చేసుకుని నిర్వహించాలన్నారు.ప్రతి నియోజకవర్గంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొనేలా ఆహ్వానం పంపాలన్నారు.లబ్ధిదారుల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం కోసం పెద్ద ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి, అన్ని నియోజకవర్గాల కార్యక్రమాలను సమన్వయం చేయాలన్నారు. అధికారులందరూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారఈ టెలి కాన్ఫరెన్స్ లోమ ఆర్టీవో ఎన్ శ్రీనివాస్, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, డిఎల్ డివోలు, పలువురు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు లాభం - కుటుంబాలకు ఆదా

**- సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్.**

**- రైతులకు అవగాహన ర్యాలీ. పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

ప్రజాభూమిప్రతి నిధి, జగ్గంపేట.



జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు జగ్గంపేటవ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయం వద్ద నిర్వహించినసూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ ప్రారంభించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. ముందుగా వ్యవసాయ కార్యాలయానికి చేరుకున్న నెహ్రూకు ఘనంగా స్వాగతం పలికి ట్రా క్టర్లు, విత్తనాలు, ఎరువులు, మోటర్ స్పేర్స్ తో అక్కడ ఏర్పాటు చేసిన వ్యవసాయ పరికరాల ఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం తాళ్లూరు గ్రామానికి చెందిన రైతు గ్రూప్ కు సబ్సిడీ ద్వారా మంజూరైన డ్రోన్ అందించారు. స్వయంగా ట్రాక్టర్ నడిపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి జ్యోతుల కాలనీ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రైతులు, ప్రజలకు నేరుగా లాభం చేకూరింది. 18% మరియు 12% స్లాబులను తగ్గించి 5% కే పరిమితం చేయడంతో వ్యవసాయ పరికరాలు, వస్తువుల ధరలు తగ్గాయి. కొన్ని వస్తువులు అనగా పాలు వంటి వాటికి జీరో శాతం జీఎస్టీకిచేరడంశుభపరిణామం. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి నిజమైన అండగా నిలుస్తున్నాయి” అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, జీను మణిబాబు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పీలా మహేష్, గరిమెళ్ల శ్రీనివాస్, వ్యవసాయధికారి నరసింహం, ఉద్యాన అధికారి శ్రీవల్లి, ఎండిఓ, ఎమ్మార్వో, ఏఈ ఓ లు, గ్రామ వ్యవసాయ ఉద్యన సహాయకులు, పంచాయతీ సెక్రెటరీ శివ, రెండు మండలాల రైతులు, ఎరువుల డీలర్లు, ట్రాక్టర్ మరియు స్ప్రేయర్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరం గ్రామములో సూపర్ జియస్టీ,సూపర్ సేవింగ్స్ ప్రచారం చేపట్టిన కూటమి నేతలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



యన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసా దిశగా జి ఎస్ టీ సంస్కరణలు చేపట్టిందని యర్రవరం కూటమి నాయకులు శుక్రవారం ప్రజలకు వివరించారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకరావు ఆధ్వర్యంలో యర్రవరం గ్రామంలో సూపర్ జి యస్ టి, సూపర్ సేవింగ్స్ ర్యాలీ చేపట్టారు.పలు వ్యాపార సంస్థల వద్ద సూపర్ జి యస్ టి, సూపర్ సేవింగ్స్ కరపత్రాలను అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి యస్ టీ సంస్కణల వల్ల సన్న చిన్నకారు రైతులకు నేరుగా లబ్ధి చేకూరనుందని అన్నారు.ఆధునిక యంత్రాల ధరలు తగ్గుతాయని, దీనివల్ల సుస్థిర వ్యవసాయం మెరుగుపడుతుందని తెలిపారు. రైతులకు, విద్యారంగానికి,చిరు వ్యాపారులకు,యువ సాంకేతిక నిపుణులకు,పేద మధ్యతరగతి వర్గాలకు, పేద మధ్యతరగతి గృహిణులు కు మేలు జరగనుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఇటువంటి సంస్కరణలు చేపట్టడం వల్లన రాష్ట్రలో పలు రంగాల వారికి లాభం చేకూరుతుందని అన్నారు. అంతేకాక నిత్యవసర సరుకులు ధరలు కూడా ఈ సంస్కరణ వలన పూర్తిగా తగ్గుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తోట వెంకటేశ్వరరావు, నక్కా కృష్ణ, జనసేన నాయకులు గంగిరెడ్ల మణికంఠ, ఆకులనాని, సచివాలయం సిబ్బంది బండారు నానాజీ, పాల్గొన్నారు

## రైతులకు మేలు చేసేలా జీఎస్టీ 2.0-బెటర్ అండ్ సింపుల్ గా నూతన జీఎస్టీ

### ఆనందోత్సాహంలో అన్నదాతలు.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – నూతన జీఎస్టీ సూపర్ సేవింగ్స్, జీఎస్టీ బెటర్ అండ్ సింపుల్ తో రైతాంగానికి పలు ప్రయోజనాలు కలగనున్నాయని, జీఎస్టీ తగ్గింపు ద్వారా రైతాంగానికి ఉపయోగపడే ట్రాక్టర్లు, యంత్ర సామగ్రి, స్పేర్ పార్టులు అందుబాటులో ధరల్లో లభిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రైతులు జీఎస్టీ 2.0 పై ఆనందం వ్యక్తం చేస్తూ గోపాలపురం నుంచి రావులపాలెం వరకూ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. రావులపాలెంలో ఆ ర్యాలీ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ 2.0తో రైతులకు మేలు జరుగుతుందన్నారు. గతంలో ట్రాక్టర్ల కొనుగోలుపై 12శాతం టాక్స్ ఉండేదని, ఇప్పుడు అది 5% శాతానికి తగ్గిందన్నారు. దీనితో ఒక్కొక్క ట్రాక్టర్ పై రూ.48వేల వరకూ ధర తగ్గుతుందని తెలియజేశారు. నాలుగేళ్లలో ట్రాక్టర్ స్పేర్ పార్టులు, సర్వీస్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తగ్గిన జీఎస్టీని లెక్క వేసుకుంటే రూ.70,570 వరకూ ఒక్కొక్క ట్రాక్టర్ కొనుగోలుపై ఆదా అవుతుందన్నారు. ట్రాక్టర్ విడి భాగాల మీద గతంలో 18శాతం టాక్స్ ఉండేదని ఇప్పుడు అది 5 శాతానికి తగ్గిందన్నారు. అంటే నూటికి 13 రూపాయలు టాక్స్ రూపంలో తగ్గుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాల మీద గతంలో 12శాతం ట్యాక్స్ ఉంటే ప్రస్తుతం అది 5శాతానికి తగ్గిందన్నారు. దీనితో ఏడాదికి ఎకరానికి రూ.5వేల వరకూ డ్రిప్ ఇరిగేషన్ రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. పవర్ టిల్లర్లు మీద 12శాతం ఉన్న టాక్స్ 5శాతానికి, డ్రోన్ల మీద 18శాతం ఉన్న ట్యాక్స్ 5శాతానికి తగ్గిందన్నారు. దీనితో ఒక్కో డ్రోన్ ధరపై రూ.61,250 వరకూ ట్యాక్స్ తగ్గిందన్నారు. వరికోత యంత్రాలపై రూ.1.24లక్షల నుంచి రూ.5.90లక్షల వరకూ లబ్ధి కలగనుందని తెలిపారు. ఒక్కో పవర్ టిల్లర్ పై రూ. 7800 నుంచి రూ.16వేల వరకూ ధర తగ్గిందని, బ్యాటరీ స్పేర్ల మీద రూ.250 నుంచి రూ.600 వరకూ ధర తగ్గుతుందన్నారు. ఆక్వా కల్చర్ పరికరాలు, బయో ఎరువులు, వ్యవసాయ పరికరాలపై గతంలో 12శాతం ఉన్న ట్యాక్స్ ఇప్పుడు 5శాతానికి తగ్గిందని వివరించారు. గతంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన పరికరాలపై 18శాతం,12శాతం ఉన్న ట్యాక్స్ ఇప్పుడు 5శాతానికి దిగివచ్చిందన్నారు. దీనితో రైతులకు పెట్టుబడులు తగ్గుతాయని తెలియజేశారు. రైతులంతా ఈ అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

## ‘ఇంద్రకీలాద్రి పై కొనసాగుతున్న భక్తుల రద్దీ ‘

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి:

జగన్మాత కనకదుర్గమ్మ అనుగ్రహంకోసం విచ్చేసిన దీక్షాదారులతో ఇంద్రకీలాద్రి కిక్కిరిసింది. దసరా ఉత్సవాల తదుపరి రోజైన శుక్రవారం భవానీ భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉమ్మడిశ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి పిల్లా పాపలతో తరలి వచ్చిన భవానీ భక్తులతో దేవస్థానం నిండిపోయింది.వినాయక ఆలయం నుండి క్యూలైన్లు భక్తులతో నిండి కనిపించాయి. అన్ని దర్శనం లైన్లు ఉచితంగా నడిపిస్తున్నట్లు, భక్తుల నిమిత్తం 24 గంటలు ఉచిత త్రాగునీరు, 24 అన్న ప్రసాద కేంద్రం తెరచి ఉంచి ఆహారం అందిస్తున్నట్లు ఈవో శీనా నాయక్ ప్రకటించారు.

భవాని భక్తులను అత్యంత గౌరవంగా చూసేలా చర్యలు తీసుకున్నామని, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం తో ముందుకు వెళుతున్నామని ఈవో పేర్కొన్నారు.

లిఫ్ట్ మార్గంలో వృద్దులు, వికలాంగులు, చంటి బిడ్డల తల్లులు కోసం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఉత్సవాల అనంతరం ఇది కీలకసమయం కాబట్టి అన్ని డ్యూటీ పాయింట్లు కొనసాగిస్తున్నామని, దేవాలయ సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆదివారం సాయంత్రం వరకు ఈ రద్దీ కొనసాగుతుందని భావిస్తున్నామని శీనా నాయక్ వివరించారు.గత సంవత్సరం కన్నా లడ్డు తయారీ కేంద్రాలు పెంచి, 3 కేంద్రాల్లో 02 వ తేది రాత్రి వరకు 34,75,557 లడ్డు తయారు చేయగా, నిన్న సాయంత్రం వరకు 29,73,054 లడ్డు భక్తులు కొనుగోలు చేశారని ఈవో తెలిపారు. 6 లడ్డులు కలిపి ఒకే బాక్స్ లో గిఫ్ట్ ప్యాక్ మాదిరి తయారు చేసిన బాక్స్ రూ. 100/- చొప్పున బాక్స్ కు విపరీతమైన ఆదరణ ఉందని,విజయదశమి వరకు ఎటువంటి నియంత్రణ లేకుండా



భక్తులకు అడిగినన్ని బాక్స్ లు అందించామని, ఈరోజు ఉదయం నుండి భక్తునికి ఒక బాక్స్(6 లడ్డులు) డిమాండ్ బట్టి రెండో బాక్స్ అందిస్తున్నామని,ఈరోజు తయారు చేసిన ప్రసాదం అందుబాటులో ఉందని శీనానాయక్ తెలిపారు.సాయంత్రం 5 గంటలకు 1,19,564 మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా

భక్తుల సౌకర్యార్థంశుక్రవారం సాయంత్రం పంచ హారతులు సమయం లో కూడా బంగారు వాకిలి క్యూ లైన్ మినహా అన్ని లైన్లలో భక్తులను అనుమతించి, క్యూ లైన్లు నడిపించే ఏర్పాటు చేసినట్టు, ఈ రాత్రి ఆలయం వీలైనంత ఎక్కువ సమయం తెరచిఉంచి, మరుసటి రోజు త్వరగా మొదటి దర్శనం ఏర్పాటు చేసేలా వైదిక కమిటీ వారికి విజ్ఞప్తి చేశానని ఈవో తెలిపారు.

## పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గోదావరి వరదలకు వరి పొలం నీట మునిగి రైతులకు అపార నష్టం వాటిల్లటం వల్ల, రైతులు ఆర్థిక ఇబ్బందులో ఉన్నారనీ, కనుక రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, చిన్నమట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట రామారావు, పిసా ఉప అధ్యక్షుడు కోటం జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాధిత రైతులతో కలిసి పంటలు వరద నీట మునిగిన పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండుగూడెం,చింతరేగుపల్లి,పత్తిపాక, కన్నాయిగూడెం, తూష్టివారి గూడెం, వెంకన్నగూడెం, రామవరం, సోమల గూడెం, లక్ష్మీ నగరం, కొపెల్లి, చొప్పెల్లి అనేక గ్రామాల్లో నీట మునిగిన వరి పంటకు నష్టపరాహారం ఇవ్వాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోడిరామారావు, పాయంసత్యనారాయణ, పిట్ట శంకర్, సోడి రాముడు, సోడి సీతారామయ్య, సోడి రవి, మడివి దుర్గారావు, కోటం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాకలపుడి ఎస్డబ్ల్యూపీసీ వద్ద స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ షగిలి

ప్రజాభూమి, కాకినాడ



కాకినాడ రూరల్ మండలం వాకలపుడి పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం(ఎస్డబ్ల్యూపీసీ) వద్ద జిల్లా పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిది గాగురువారం పాల్గొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వాకలపుడి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఘనంగా సత్కరించారు. ఎస్డబ్ల్యూపీసీ షెడ్ వద్ద రూ.2.45 లక్షలతో నూతనంగా నిర్మించిన గెస్టు రూమును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.డీపీవో రవికుమార్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ స్వచ్ఛతకు, పరిశుభ్రతకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చే వారిని ఆయన అందించిన స్ఫూర్తితో మన గ్రామాలను, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకు నేందుకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి. రవికుమార్, కాకినాడ రూరల్ ఎంపీడీవో సతీశ్, వాకలపుడి పంచాయతీ మాజీ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పించిన వై సి పి నేత ముదునూరి మురళి కృష్ణం రాజు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

భారత జాతిపిత మహాత్మ గాంధీజీ 156 వ జయంతి సందర్భంగాప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో జువ్వల వారి రామాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ జీ విగ్రహానికి వై సి పి నేత ఎమ్ ఎమ్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి కృష్ణం రాజు గురువారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు ,ఎంపీటీసీ జువ్వల సుజాత,బాబులు ,వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు ,ప్రత్తిపాడు మండలం వైస్సార్సీపీ ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి ,కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు,మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ ,మాజీ సొసైటీ చైర్మన్ బొల్లు రాజుబాబు ,కుప్పిన శీను ముచ్చర్ల దాసు మచ్చర్ల రాజు ,నల్ల వెంకటేష్ కోన బాబ్జి గోనగాని రామకృష్ణ పెండ్యాల అబ్బు పెద్దిరెడ్డి కాసులు,సిద్ధ అప్పలరాజు సిద్ధ దొరబాబు ,దొడ్డిపట్ల శివ జువ్వల ముసలయ్య కోలా సూరిబాబు ,బొల్లు నల్లఅబ్బాయి ,బొల్లు చిన్నబాబ్జి తిమ్మిశెట్టి రాజా ,సిద్ధ శ్రీను ,సిద్ధ వాసు , ధర్మవరం వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా


శనివారం , 4 అక్టోబర్, 2025

## రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజా భూమి, లేపాక్షి

లేపాక్షి వీరభద్రాలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దసరా రోజున రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, ఎంపీటీసీ లలితమ్మ జయప్ప ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. దుర్గా దేవికి మహా మంగళ హారతి ఇచ్చిన అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ తదితరులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుర్గాదేవి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రతి ఏటా దసరా రోజున తాను అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈడిగ జయప్ప తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## లేపాక్షి లో శివపార్వతుల గ్రామోత్సవం

### శమీ పూజతో ముగిసిన శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రజాభూమి, లేపాక్షి



వీరభద్రాలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు శమీ పూజతో ముగిశాయి. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం నుండి ఊరేగింపుగా రథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా శివపార్వతులను ఊరేగింపుగా నంది విగ్రహం వరకు తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ కుమార్ వేదమంత్రోచ్చారణల మధ్యన శమీ పూజ జరిగింది. కరణం రాంప్రసాద్ శమీ వృక్షంపై విల్లమ్ములు ప్రదర్శించారు. శమీ పూజలతో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

## బాక్సింగ్ క్రీడలలో పుట్లూరు విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి, పుట్లూరు

ఈనెల 1వ తేదీన అనంతపురంలో జరిగిన స్కూల్ గేమ్స్ బాక్సింగ్ క్రీడలలో పుట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు4 విద్యార్థులు, 4 విద్యార్థినీలు రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. ఎంపికైన వారు ప్రత్యూష, భార్గవి ,అంజలి, బిందు, వైష్ణవ కుమార్ రెడ్డి, మణికంఠ ,భరత్ కుమార్, విజయ్ కుమారులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ






ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయనికి సంబంధించిన పనిముట్లు అయినటువంటి గొర్రు గుంటక మడకలు రొట్టెవేటర్లు పిల్లర్లు ట్రాక్టర్లు మరియు ట్రాలీలు వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12 % నుండి 5% కి తగ్గిందని రైతులకు అవగాహన కల్పించడం అయినది అందులో భాగంగానే రైతులకు వ్యవసాయ కార్యాలయంలోని పరికరం మీద అవగాహన కల్పించడం అయినది అంతేకాకుండా ర్యాలీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సార్ మండల వ్యవసాయ అధికారి కాత్యాయని , విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ రవితేజ మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## మహాత్ముడికి ఘన నివాళి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

యావత్ భారత జాతి గర్వించదగ్గ మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అంటూ వక్తలు పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు వివిధ వర్గాలు చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తదితరులు మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అదేవిధంగా స్థానిక ఐదులాంతర్ల సర్కిల్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, నాగేంద్రమ్మ, నాయకులు నెట్టప్ప, అమర్నాథ్, భాస్కర్, దుర్గా నవీన్, హజ్ కమిటీ సభ్యుడు డైమండ్ బాబా, శ్రీ కంతాపురం సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, అంజద్, అన్వర్, తిరుపతయ్య, అబుబకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



అనంతపురం నగరంలోని మార్కెట్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. శుక్రవారం మార్కెట్ యార్డ్ లో ముఖ్యముగా పండ్ల మార్కెట్ యార్డులో ఉన్న ఈనామ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఈనామ్ ద్వారా జరుగుతున్న చీనికాయల క్రయవిక్రయములు ఉపయోగముల గురించి విచారించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చీనికాయల వ్యాపారస్తులతో మాట్లాడుతూ చీనికాయల సీజనులో ఒక రోజుకు 1,500 నుండి 2,000 టన్నులు మార్కెట్ యార్డుకు వస్తున్నాయని తెలుసుకున్నారు. వచ్చే సీజన్లో రైతులు వ్యాపారస్తులతో చర్చలు జరిపి కనీసం 200 టన్నుల చీనికాయలను ఇతర దేశాలకు ఎగుమతి చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మిగిలివున్న కవర్ షెడ్డు భాగమును పూర్తి చేయాలని, పాత గోదాములను కవర్ షెడ్డులుగా మార్చాలని వ్యాపారస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ %ఐ% సెలక్షన్ గ్రేడు సెక్రటరీ ఎఫ్ ఏ సి పి. రాఘవేంద్ర కుమార్, డిఈ మార్కెటింగ్ పి.రఘునాథ్, సెక్రటరీ గ్రేడు- 2 కె.రూపకుమార్, పండ్ల వ్యాపారస్థులు మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రం -ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి

### -శిక్షణా తరగతుల ప్రారంభంలో డీఈవో కృష్ణప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్




అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులకు శుక్రవారం హిందూపురం పట్టణ సమీపంలోని బిట్ కళాశాలలో పరిచయ శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపికైన అభ్యర్థులు గతాన్ని మర్చిపోకుండా వృత్తిలో నైపుణ్యతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. గతంలో ఎన్నో కష్టనష్టాలు అనుభవించి ఎంతో లక్షల మందితో పోటీపడి ఈ మంచి అవకాశాన్ని ఉపాధ్యాయులుగా అవకాశం వచ్చిందన్నారు.ఎంపికైన అభ్యర్థులను ఎక్కడికి కేటాయించినా మారుమూల ప్రాంతమైన, ఉన్నత, తమ్మి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఏదైనా క్షేత్రస్థాయికి దిగి విద్యార్థులకు విద్యా బోధన సాగించాలన్నారు. ఉపాధ్యాయుడు ఎప్పుడూ నిత్యం విద్యార్థి అని తెలిపారు. సీఎంఓ మాలిక్ ఎంఈఓలు గంగప్ప , ప్రసన్న లక్ష్మి, శేషాచలం మాట్లాడుతూ, శిక్షణ తరగతులకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణా తరగతుల్లో శిక్షకులు చెప్పే విషయాలను సమగ్రంగా అర్థం చేసుకుని విషయాలు నేర్చుకుని పాఠశాలకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.జి.ఎస్. కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ బాలాజీ నాయక్, నర్సిరెడ్డి శేఖర్ బాబు రామాంజనేయులుతో పాటు శిక్షణకు ఎంపికైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీఈఓను మర్యాద పూర్వకంగా కలసిన ఎంటిస్ ఉపాధ్యాయులు

ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి



జిల్లా విద్యాశాఖాధికారి క్రిష్టప్పను వివిధ రంగాల్లో ఎన్నో ఏళ్ళు పనిచేసి ఎంటిస్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కొందరు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. 2025 మెగా డియస్సిలో ఎంపిక అయిన ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల ప్రారంభోస్తవ కార్యక్రమానికి హాజరైన సంధర్భంగా ఈశ్వరరెడ్డి,రేవన్న, సుధాకర్, గోపినాథరావు తదితరులు మర్యాద పూర్వకంగా కలసి మాట్లాడారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందం.

ప్రజాభూమి, లేపాక్షి



వీరభద్రాలయంలో గత పది రోజులుగా నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సహాయ, సహకారాలతో విజయవంతమైనట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, దసరా ఉత్సవాల్లో దుర్గాదేవి ప్రతిరోజూ ఒక అలంకారంలో దర్శనమిచ్చిందని పేర్కొన్నారు. ఆంధ్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు, పర్యాటకులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కార్య నిర్వహణాధికారి నరసింహమూర్తి, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తు శాఖ సహాయకులు రాము, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లతోపాటు స్థానిక నాయకులు ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహాయ, సహకారాలు అందించాలన్నారు. వారందరికీ లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి అందరూ సహకరించి ఆలయంలో జరిగే ఉత్సవాల విజయవంతానికి కృషి చేశారని పేర్కొన్నారు.

## స్వయం ఉపాధిపై శిక్షణా తరగతులు

### -సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సేవామందిర్ సంస్థ ఆధ్వర్యంలో సేవామందిర్ సంస్థ ప్రాంగణంలో వృత్తివిద్యా నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత కొన్నేళ్లుగా సేవా మందిరం సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందన్నారు. 2025-26 సంవత్సరానికి గాను ఈ జులై నుండి బ్యాచులవారీగా శిక్షణా తరగతులు ప్రారంభమవుతున్నట్టు చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ ధ్రువీకరణ పత్రంతో పాటు, ఎం.ఎస్.ఎం.ఈ. సొంత పరిశ్రమ స్థాపనకు అవసరమైన సహకారం అందించడం జరుగుతుందన్నారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, రెడీమేడ్ గార్మెంట్స్ మేకింగ్, స్పైసెస్, మసాలా పౌడర్స్ తయారీ, పండ్లు,కూరగాయల ప్రాసెసింగ్, హెర్బల్ షాంపు, పౌడర్ ల తయారీ, బ్యూటీషియన్ కోర్స్, బేకరీ ఐటమ్స్, స్వీట్లు తయారీ, శానిటరీ న్యాప్కిన్స్ తయారీ, ఎలక్ట్రీషియన్ ట్రైనింగ్, ప్లంబర్ విభాగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎలాంటి విద్యార్హతలు లేకపోయినా 18 సంవత్సరముల నుండి 55 సంవత్సరముల లోపు వయసు కలిగిన స్త్రీ, పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆధార్, రేషన్ కార్డుల, కుల ధ్రువీకరణ, పాస్ పోర్ట్ సైజు ఫొటో తో సేవా మందిరం సంస్థ ప్రాంగణంలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాల కోసం 7989110294,9392492324 సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి కల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా మారికాంబ దీపోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం డి.ఆర్ కాలనీలో వెలసిన మారికాంబ దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం లో వెలసిన మూలవిరాట్ అమ్మవారిని వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. బియ్యపు పిండి, బెల్లంతో తయారుచేసిన సెలిమిడిని ప్రత్యేకంగా అలంకరించుకొని మహిళలు దేవాలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి హారతులు ఇచ్చి మొక్కుబడును తీర్చుకున్నారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి లక్ష్మీబాయి , శ్యామ్, మోహన్ నాయక్, చరణ్ రాజ్ నాయక్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకారంలో దుర్గాదేవి

ప్రజాభూమి, లేపాక్షి



శిల్పకళా రామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవి భక్తులకు రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చింది. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి వీరభద్ర స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. దుర్గాదేవిని రాజరాజేశ్వరి అలంకారంలో తీర్చిదిద్దారు. దుర్గాదేవికి కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి పూజా కార్యక్రమం జరిగింది. పూజా కార్యక్రమంలో చైర్మన్ రమానందన్, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్,ఎంపీటీసీ లలితమ్మ, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, టిడిపి నాయకులు సిరివరం క్రిష్టప్ప, మారుతీ ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, శివ శంకర్, అంగన్వాడి సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మి, రమేష్, డైరీ శ్రీ రామప్ప, బయన్నపల్లి రవి లతోపాటు అధిక సంఖ్యలో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించిన ఎస్పీ సతీష్ కుమార్

ప్రజా భూమి, లేపాక్షి



ప్రపంచ పర్యాటక క్షేత్రంగా పేరుగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్లు ఎస్పీ సతీష్ కుమార్ దంపతులకు ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణ మండపం, లతా మంటపం, నాట్యమంటపంలోని శిల్పాలు, పైల వర్ణ చిత్రాలు, వేలాడే స్తంభం చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆలయ మర్యాదలతో ఎస్పీ సతీష్ కుమార్ దంపతులను శాలువా, పూమాలలతో ఘనంగా సత్కరించారు. ఎస్పీ వెంట హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మిథున్ రెడ్డిని కలిసిన గుడ్డంపల్లి వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైకాపా రాయలసీమ కోఆర్డినేటర్, పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని శుక్రవారం హిందూపురం వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి కలిశారు. లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై ఇటీవల బెయిల్ పై విడుదలైన మిథున్ రెడ్డిని తిరుపతిలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తలకు సంబంధించిన విషయాలు తదితర అంశాలపై వేణురెడ్డి మిథున్ రెడ్డితో చర్చించారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కష్టాలకు చేసిన లెక్కచేయకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని మిథున్ రెడ్డి సూచించినట్లు వేణు రెడ్డి తెలిపారు.

## మొదటి విడత ప్రారంభమైన ఉపాధి హామీ గ్రామ సభలు

ప్రజాభూమి, పుట్లూరు




కమిషనర్ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం సంబంధించి 2026-27 పనులు గుర్తింపు లో భాగంగా మొదటి విడత గ్రామసభలు శుక్రవారం నుండి ప్రారంభమైనవి కావున ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కన్వర్జేన్స్ డిపార్ట్మెంట్ శాఖల అధికారులందరూ పనులు గుర్తింపు లో భాగంగా సహకరించవలసిందిగా కోరడమైనది.ఈ రోజు జరిగినటువంటి గ్రామసభలు ఇప్పటివరకు సి. వెంగన్న పల్లి, సూరేపల్లి, కందిగాపుల, కడవకల్లు గ్రామ పంచాయతీలు పూర్తి అయినట్లు ఏపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఉపాధి హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

## ఆర్డిటి కి వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ మంజూరు చేయాలని డిమాండ్

### నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి




పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద సేవ్ ఆర్డిటి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.నల్ల బ్యాడ్జీలు ధరించి,రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థకు వెంటనే ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ అనుమతి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సేవ్ ఆర్డిటి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ ఆదిశేషులు , జిల్లా కో కన్వీనర్ సాకే వినయ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఆర్.డి.టి.సేవలు నిలిచిపోవడం అనేది ప్రజల పట్ల తీవ్రమైన అన్యాయం అవుతుంది అని తెలిపారు.గాంధీ ఆత్మకు నిజమైన నివాళి అంటే సేవా సంస్థలను పరిరక్షించడం అని తెలిపారు.కాబట్టి కేంద్ర ప్రభుత్వం, గృహ మంత్రిత్వ శాఖ తక్షణ చర్యలు తీసుకుని ఆర్.డి.టి.కి అనుమతి మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సేవ్ ఆర్డిటి కమిటీ సభ్యులు మంజుల నరేంద్ర, మల్లెపూగుల మల్లి శ్రీనివాసులు,సాకే సోము,హరి కృష్ణ రెడ్డి,బాషా,రాజశేఖర్, రేగాటిపల్లి నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏనుముల పెద్దన్న, యుగంధర్,ఇతర పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీ మండి ప్రారంభోత్సవం చేసిన ఒంటిమిట్ట సీఐ



ప్రజాభూమి ఒంటిమిట్ట:
ఒంటిమిట్ట మాజీ ఎంపిటిసి ఓబినేని సుబ్బమ్మ మరియు ఓబినేని గురవయ్య నిర్వహించిన నూతన అరటికాయల ఏసీ మండిని, సీఐ టీ.బాబు విజయదశమి సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన, గురవయ్య ఉద్యోగంతో పాటు వ్యాపార అభివృద్ధిని ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ డైరెక్టర్ కొ మరా వెంకట నరసయ్య, మామిళ్ళ ఈశ్వరయ్య, పామూరు సుబ్రహ్మణ్యం, ఇతర స్థానిక నాయకులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం స్థానిక వ్యవసాయ అభివృద్ధికి రైతులకు మార్గదర్శకమవుతుంది అని తెలిపారు.

## అప్పుల బారిన పడి రైతు ఆత్మహత్య

ప్రజా భూమి తొండూరు:



తొండూరు మండలంలోని మల్లేల గ్రామానికి చెందిన యువ రైతు దొడ్డి శ్రీనాథ్ (28) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోవడంతో కుటుంబ భారాలు మోస్తూ కష్టపడి చదువు పూర్తిచేసుకున్నాడు. అయితే జీవనోపాధి కోసం వ్యవసాయం వైపు మొగ్గు చూపిన శ్రీనాథ్, సాగు చేయడానికి అప్పులు చేయాల్సి వచ్చింది.కాలానుగుణంగా పంటల ఖర్చులు పెరగడం, ఆశించిన దిగుబడి రాకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. తాను చేసిన రుణాలు ఎలా తీర్చాలో అర్థంకాక, తీవ్ర ఆవేదనకు లోనైన అతడు చివరికి విషద్రావణం సేవించి మృతి చెందాడు.ఈ దారుణ ఘటనతో మల్లేల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శ్రీనాథ్ మరణం కుటుంబ సభ్యులను, గ్రామస్థులను కంటతడి పెట్టించింది. రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, బాధిత కుటుంబాలకు చేయూతనివ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన వైఎస్ భారతి



ప్రజా భూమి పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ ా వ ం , ్ర వ ం ం ఖ చిన్నపిల్లల వైద్యులు ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్ భారతి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైయస్సార్ బరియల్ గ్రౌండ్లో వైయస్ భారతి రెడ్డి ఈసీ సుగుణమ్మ, ఈసీ దినేష్ కుమార్ రెడ్డి, వైయస్ ప్రతాపరెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ తదితర కుటుంబ సభ్యులతో కలిసి ఈసీ గంగిరెడ్డి ఘాట్ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నపిల్లల వైద్యులుగా పేరొందిన ఈసీ గంగిరెడ్డి హస్తవాసి మంచిదని పులివెందుల ప్రజల అపార నమ్మకం.అనంతరం ఈసీ గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా భాకరాపురంలోని దినేష్ నర్సింగ్ హోమ్ లో ప్రత్యేక ప్రార్థనలో వైయస్ భారతమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు. ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శరణ్య ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ప్రముఖులు

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



ప్రజా భూమి పులివెందుల
పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన శరణ్య ఆసుపత్రి ని శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలలో మున్సిపాలి ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి, వైకాపా కన్వీనర్లు హాల్ గంగాధర్ రెడ్డి, కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప,కౌన్సిలర్లు కోడి రమణ,విజయ్ నాయుడు, సింహాద్రిపురం వైకాపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి,అలాగే ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి,లు హాజరై డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శరణ్య రెడ్డి అభినందనలు తెలియజేశారు. నూతనంగా నిర్మించిన శరణ్య ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన వైద్య సేవలను ప్రజలకు అందించి, ఈ ప్రాంతంలో ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు కోరారు. అనంతరం ఆసుపత్రిలోని విశాలమైన కన్సల్టేషన్ గదులు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ వార్డులు, వార్డు గదులను వారు పరిశీలించారు.

## పేదలకు అన్నదానం

ప్రజాభూమి పులివెందుల



పట్టణంలోని పాత మార్కెట్ ఆంజనేయస్వామి గుడి వద్ద వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్ మనవరాలు ఓతూరు హైరా పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ఆల్ గంగాధర్ రెడ్డి, పట్టణఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ వైస్ చైర్మన్ సర్వత్వం రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ చైర్మన్ సుధీకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి లు హాజరై పేద ప్రజలకు అన్నాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ హైరా మొదటి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ఓతూరు హైరా ను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వీరారెడ్డి, దాసరి ఈశ్వరయ్య, సోపాల వీర, తదితరులు పాల్గొన్నారు.

## అట్లూరు మండలంలో 'ఫ్రైడే - డ్రై డే' కార్యక్రమం ఘనంగా నిర్వహణ

### ఎస్. వెంకటాపురంలో కీటక జనిత వ్యాధుల నివారణపై అవగాహన



ప్రజా భూమి ఒంటిమిట్ట:
అట్లూరు మండలంలోని ఎస్. వెంకటాపురం గ్రామంలో శుక్రవారం 'ఫ్రైడే – డ్రై డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె. కాజా మొయిద్దీన్ గారు, ప్రజలకు కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు గారి మార్గదర్శనంలో, అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించబడింది ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, ముఖ్యంగా మలేరియా మరియు డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూల మొక్కల గ్లాసులు, పాత కూలర్లలో నీరు నిల్వ కాకుండా పరిశుభ్రంగా ఉంచాలి రాత్రి సమయంలో దోమతెరలు తప్పనిసరిగా ఉపయోగించాలి.వేపచెట్టు పొగ వంటివి వాడడం ద్వారా దోమలను నివారించవచ్చు ప్రతి శుక్రవారం "ఫ్రైడే – డ్రై డే" కార్యక్రమంలో ప్రతి ఇంట్లో అబిట్ (అప్డేట్) పిచికారి చేయించుకోవాలి ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మాట్లాడుతూ, అవగాహనతో పాటు, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా కీటక జనిత వ్యాధులను అరికట్టవచ్చని స్పష్టం చేశారు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు డాక్టర్ కె. నాగరాజు – జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ ఎస్.కె. కాజా మొయిద్దీన్ – జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి. వెంకట రెడ్డి – అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ ఐ. సుబ్బరాయుడు – మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సి. మురళీ కృష్ణ – కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. నాగేశ్వరరావు – ఎం.పి.హెచ్.ఎడి. ప్రియాంక – కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్. వెంకట లక్ష్మమ్మ – ఏఎన్ఎం ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం గ్రామస్థుల్లో మంచి స్పందనను పొందింది. ప్రజల భాగస్వామ్యం మరింత పెరిగి, ప్రతి ఇంటిలో దోమల నివారణ చర్యలు చేపడితే, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## విదేశీ ఉత్పత్తులు వద్దు - స్వదేశీ ఉత్పత్తులనే వాడాలి

### - బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మా

ప్రజాభూమి, వేంపల్లె



విదేశీ ఉత్పత్తులు లేకుండా స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ స్వదేశీ ఉద్యమ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పట్టణంలోని రజక వీధిలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మా ప్రజలతో కలిసి ఇంటింట స్వదేశీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడంతోపాటు ఉత్పాదకులను ఆర్థికంగా స్వావలంబనను సాధించడమే లక్ష్యం అన్నారు. మహాత్మా గాంధీ ఈ స్వదేశీ ఉద్యమాన్ని భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక కీలకమైన భాగంగా నడిపించారని తెలిపారు. గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో చెప్పినటువంటి విదేశీ వస్తువుల బహిష్కరణ, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలన్న లక్ష్యాన్ని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు మరింత ముందుకు తీసుకుపోయేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అమెరికా వంటి దేశాలు మల్టీ లాటరల్ ట్రేడ్ అగ్రిమెంట్ పేరుతో భారత్ పై అధిక పన్నులు విధించడం శోచనీయం అన్నారు. వాటి వలన భారతదేశానికి తాత్కాలికంగా కొంచెం ఇబ్బందులు ఎదురు అవుతున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దూర దృష్టితో ఆలోచించి స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. అలాగే స్థానికంగా ఉన్నటువంటి కళాకారులని, రైతులని, స్థానిక పరిశ్రమలని ప్రోత్సహించటం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగు పడి ప్రజలు మరింత ఆర్థిక స్వేచ్ఛ పొందుతారని తెలిపారు. ఈ స్వదేశీ ఉద్యమ కార్యక్రమానికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇంటింటా స్వదేశీ ఊరంతా స్వదేశీ అని తెలుపుతూ కర పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, శ్రీనువాసుల తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్రాలపై జీఎస్టి తగ్గింపు రైతులకు లాభదాయకం

ప్రజా భూమి పులివెందుల



వ్యవసాయ యంత్రాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో రైతులకు లాభదాయకంగా మారిందని వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, జీఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం నుంచి పాత బస్టాండు సర్కిల్ వరకు వ్యవసాయ శాఖ,అనుబంధ శాఖలు, వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ లు భాగంగా వ్యవసాయ పరికరాలు పైన జీఎస్టి తగ్గింపులు గురించి రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు, వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ డ్రోన్లు ,ఆక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లు మరియు 12 రకాల బయో పెస్టిసైడ్స్ వివిధ రకాల వస్తువులు పైన గతంలో ఉన్న 12 శాతం జీఎస్టి నుంచి ప్రస్తుతం 5 శాతం జీఎస్టి కి తగ్గడం వల్ల రైతాంగానికి ఆర్థికంగా ఎంతగానో మేలు జరుగుతుందని అదేవిధంగా రైతాంగానికి టెక్నాలజీ అనుసంధానం చేయడానికి వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడానికి తగ్గిన జీఎస్టీ ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని ఆయన తెలిపారు.జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తగ్గిన జీఎస్టి వివరాలను రైతులకు తెలియజేసి రైతులు సద్వినియోగం చేసుకొని పంటల ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రైతులుకు అవగాహన కల్పిస్తున్నామని భవిష్యత్తులో వీటిని సద్వినియం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ అధికారులు పుష్పలీల,స్వరాజ్య లక్ష్మి రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ భారతి రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కదిరోడ్డు సమీపంలో ఉన్న విజయ గార్డెన్ లో సోమవారం కౌన్సిలర్ కోడి రమణ, సతీమణి రాధా ల కుమారుడు సోకే వంశీ, తలుపుల శశికళల వివాహ వేడుకలు జరిగిన విషయం విధితమే, అయితే వివాహ వేడుకలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని హాజరుకావాలని పిలుపు నిచ్చారు. కానీ వివాహ వేడుకలకు హాజరుకాని తరుణంలో శుక్రవారం తండ్రి వర్ధంతి వేడుకలను ముగించుకొని, వైఎస్ భారతి రెడ్డి, వైఎస్ దినేష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ లు కోడి రమణ నివాసానికి వెళ్లి నూతన వధూవ రులను దీర్ఘ సుమంగళీభవ, అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారిని ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షు డు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్ర మౌళి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఐదవ వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా అంధులకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్లు పార్నపల్లెకిషోర్, కోడి రమణ, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, లు హాజరై అంధులకు, ప్రజలకు భోజనాలను వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందుగా డాక్టర్ ఈసీ గంగిరెడ్డి చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేఖర్ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అందులకు అన్నదానం చేయడం గొప్ప విశేషం అన్నారు. ఈసీ గంగిరెడ్డి చేసిన సేవలు మరువలేని అన్నారు.ఈ కార్యక్రమం లో వెంకటసుబ్బయ్య, చంద్రమౌళి, కౌన్సిలర్లు ఖాదర్ బాషా, రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శ్రీరాములు, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, మోటా రాజశేఖర్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పైన అవగాహన ట్రాక్టర్ ర్యాలీ

ప్రజా భూమి తొండూరు:



వ్యవసాయ యంత్రాలపై జీఎస్టి 12 నుండి 5% తగ్గింపు రైతులకు లాభదాయకం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టి తగ్గింపులు రైతుకు చేయూత దేశ ప్రగతికి బాటర్యాలీ కార్యక్రమంలో మండల టీడీపీ ఇన్చార్జి వెన్నుపూస శివమోహన్ రెడ్డిగారు, ఎంపిడిఓ విష్ణుప్రసాద్,వ్యవసాయ అధికారి కె. రాజు, పశు వైద్య అధికారి రఘు బాలకృష్ణ,మరియు ఎమ్. భాస్కర్ జీఎస్టి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ . శు క్రవారం తొండూరు మండలంమరియు గ్రామంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము నుండి బస్టాండు వరకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు, వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ లు భాగంగా వ్యవసాయ పరికరాలు పైన జీఎస్టి తగ్గింపులు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు, వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ డ్రోన్లు ,ఆక్వాకల్చర్ పరికరాలు, పాల క్యాన్లు మరియు 12 రకాల బయో పెస్టిసైడ్స్ వివిధ రకాల వస్తువులు పైన గతంలో ఉన్న 12% జీఎస్టి నుంచి ప్రస్తుతం 5% జీఎస్టి కి తగ్గడం వల్ల రైతాంగానికి ఆర్థికంగా ఎంతగానో మేలు జరుగుతుందని అదేవిధంగా రైతాంగానికి టెక్నాలజీ అనుసంధానం చేయడానికి వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడానికి తగ్గిన జీఎస్టీ ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని తొండూరు తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి వెన్నపూస శివ మోహన్ రెడ్డి గారు తెలియజేశారుఈ కార్యక్రమంలో యస్ . తరుణ్ చంద్రారెడ్డి వ్యవసాయ సాంకేతిక సంస్థ వారు మరియు ఎమ్ . సతీష్ గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు మండల పశు వైద్యాధికారి ,సెరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ ఎమ్.రాంమోహన్ రావ్,జడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కన్వీనర్ గా గండికోట వెంకట శివ



ప్రజాభూమి, వేంపల్లె
ఆంధ్ర ప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కడప జిల్లా కన్వీనర్ గా వేంపల్లె కు చెందిన గండికోట వెంకట శివ నియామకం అయినట్లు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముసిడిపల్లి రమణ తెలిపారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం గండికోట వెంకట శివ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర సంఘం నియమాలను అనుగుణంగా నాయిబ్రాహ్మణుల సంక్షేమం కొరకు వారికి అన్ని విషయాలలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అండగా ఉంటూ సంఘ పటిష్టతకు తమ వంతు కృషి చేస్తూ రాష్ట్రంలో తన సామాజిక వర్గ గౌరవాన్ని , ఆశయాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకొని పోవుటలో పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన గండికోట వెంకట శివ కు వేంపల్లె నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయండి

### - జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, అధికారులు తక్షణమే స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన చక్రాయపేట ఎంపీపీ మాధవి బాలకృష్ణ లతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో కుళాయమ్మ కు వినతిపత్రం అందజేశారు. మండలంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, ప్రజలకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నెరుసుపల్లె పంచాయతీ, మహదేవపల్లె పంచాయతీ, గంగారపువాండ్ల పల్లె పంచాయతీ, సురభి పంచాయతీ లలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. వెంటనే చర్యలు చేపట్టి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎండీవో కుళాయమ్మ కు తెలియజేశారు. ఎండీవో కుళాయమ్మ కు వినతిపత్రం అందజేసిన వారిలో మహదేవపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, గంగారపు వాండ్ల పల్లె వైకాపా నాయకులు ఉత్తమా రెడ్డి పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి


ప్రజాభూమి, పులివెందుల



శుక్రవారం పులివెందుల విజె ఫంక్షన్ హాల్ లో వీరపునాయునిపల్లి మండలం గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన సోమా పుల్లారెడ్డి దంపతుల కుమారుడు భార్గవ రెడ్డి, వీరపనాయినిపల్లి మండ లం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివ గంగిరెడ్డి దంపతుల కుమార్తె భవ్య గాయత్రిల వివాహం శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది .ఈ వివాహ వేడుకలో రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికారి పద్ధతి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,అమర్నాథరెడ్డి , ఉత్తన్న, రమణ, నాగరాజు, రమేష్ దేవత నాగరాజు ,నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడు తూ మానవ సంబంధాలలో భార్యాభర్తల సంబం ధం అతి పవిత్రమైనదని ఈ బంధానికి వివాహం చట్టబద్ధత సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.

### శరణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని డిగ్రీ కాలేజ్ రోడ్డు సమీ పంలో నూతనంగా నిర్మించిన శరణ్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ శరణ్య,డాక్టర్ నవీన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి లతా రెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రజలకు ఆధునిక సౌకర్యాలు గల హాస్పిటల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చేవారికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శరణ్య నవీన్ కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- 25 సంవత్సరాల నుండి ప్రమోషన్ లేవు
- వైద్యుల సమస్యల పరిష్కరించాలని డాక్టర్ల ధర్నా
- ప్రజలు సైతం మద్దతు ఇస్తున్నారు




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: ప్రభుత్వం గత సంవత్సరం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి అప్పుడే ప్రభుత్వం – ఉద్యోగుల మధ్య నమ్మకం నిలుస్తుంది అని ఆంధ్రప్రదేశ్ హెల్త్ సెంటర్ డాక్టర్ అసోసియేషన్ జిల్లా నాయకులు తెలిపారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా తిరుపతి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు నిరసనలో పాల్గొన్నారు. తిరుపతి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయం వద్ద వైద్యాధికారులు శాంతియుతమైన ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఛత్రప్రకాష్ మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో తాత్కాలికంగా నియమించిన వైద్యులు, భారీగా వచ్చిన ఔట్‌పేషెంట్ రద్దీతో పాటు ఇతర జాతీయ ప్రోగ్రాం బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించలేక పోతున్నారన్నారు. పీహెచ్‌సీలు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించలేక రోగులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ ఉద్యమానికి అన్ని వర్గాల నుండి అలాగే వైద్యుల సంబందించిన అసోసియేషన్స్ ద్వారా విస్తృత మద్దతు లభిస్తోందన్నారు. దింతో పాటు అనేక పరా మెడికల్, ఉద్యోగ సంఘాలు సంఘీభావం ప్రకటించాయన్నారు. 25 సంవత్సరాల నుండి ప్రమోషన్ కి నోచుకోని ఉద్యోగులు ఉన్న ఏకైక శాఖ ది పై హెచ్ డబ్ల్యూ మాత్రమే అన్నారు. ఇన్ సర్వీస్ పిజి కోటా 20 నుండి 15 శాతానికి తగ్గించటం తీవ్ర అన్యాయమన్నారు. మా డిమాండ్లు అతిశయోక్తికరమైనవి కావు, అన్యాయమైనవి కూడా కావు. అందుకే సంఘాలు, యూనియన్లు, సాధారణ ప్రజలు సైతం మాకు మద్దతు ఇస్తున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడం, వైద్యుల అప్‌స్కిలింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రభుత్వ వైద్య సేవల వ్యవస్థకు మేలు కలుగుతుందన్నారు. ఇది ఆరోగ్య సిబ్బంది మనోధైర్యాన్ని పెంచడమే కాకుండా, రాష్ట్ర పబ్లిక్ హెల్త్ కేర్ వ్యవస్థకు పెద్ద ఎత్తున ఊతం ఇస్తుందని పలువురు వైద్యులు తెలిపారు. తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని లేనిచో సమ్మె మరింత ఉధృతంగా చేస్తామని తిరుపతి ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సంఘం ప్రతినిధులు తెలిపారు.

## దేవాలయ నిర్మాణానికి పది వేల రూపాయలు విరాళం..

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం చిట్టేడు గ్రామంలోని శ్రీ రాజ రాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థాన నిర్మాణానికి చిట్టేడు టిడిపి



సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణపట్నం చంద్ర శేఖర్ పది వేల రూపాయల ను విరాళంగా నాగశక్తి పీఠాధిపతి శ్రీ చిదానంద స్వామికి అందించడం జరిగింది. దసరా నవరాత్రుల భాగంగా గ్రామంలోని భక్తులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది...

## మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరుపై హర్షం

### - మిథున్ రెడ్డి స్వ గృహంలో కలిసిన విద్యానాథరెడ్డి



ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడుకండ్రిగ

అక్రమ మద్యం కేసులో అరెస్టయిన మిథున్ రెడ్డికి బెయిల్ రావడంపై బుచ్చినాయుడుఖండ్రిగ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి, వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం తిరుపతిలోని మిధున్ రెడ్డి స్వగృహంలో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యానాథరెడ్డి మాట్లాడుతూ మిథున్ రెడ్డి మళ్లీ ప్రజాల్లోకి వచ్చి కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తారని వారు తెలిపారు. అంతేకాకుండా అన్యాయంగా కక్ష పూర్వకంగా మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం అన్యాయమని దానికి ప్రతిఫలంగా మిధున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటికి వచ్చారని మిథున్ రెడ్డి రాజకీయ జీవితం ఎప్పటికీ గొప్పగానే ఉంటుందని ఆయన తెలియజేశారు మిథున్ రెడ్డికి బెయిల్ రావడంపై న్యాయం గెలిచిందని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దశరథరామిరెడ్డి, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సురుటుపల్లిలో నందీశ్వరునికి శని మహాప్రదోష పూజలు



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి– నాగలాపురం

నాగలాపురం మండలంలోని సురుటుపల్లి లో వెలసి ఉన్న శ్రీ సర్వమంగళ దేవి సమేత శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు శని త్రయోదశి సందర్భంగా నందీశ్వరునికి శని మహాప్రదోష పూజలు వైభవంగా జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారిణి పి.లత తెలిపారు. శని మహాప్రదోష పూజల్లో భక్తులు పరిహార పూజలు చేసుకోవచ్చని ఆమె అన్నారు. ఈ సందర్భంగా శ్రీ నందీశ్వరునికి, శ్రీ వాల్మీకేశ్వర స్వామికి, శ్రీ మరగదాంబిక అమ్మవారికి ఏకకాలంలో అభిషేకాలు అలంకరణలు పూజలు జరుగుతాయని తెలిపారు. ప్రదోషకాల అభిషేక పూజలకు కావలసిన పూజా సామాగ్రిని భక్తులు విరాళంగా అందించవచ్చని తెలిపారు. ప్రదోష పూజ అనంతరం శివపార్వతుల ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి ఆలయంలో భక్తులు శివనామ స్మరణ చేస్తూ ఆలయ ప్రాంగణంలో మూడు ప్రదక్షిణలు ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. భక్తులు భారీగా తరలివచ్చి ప్రదోష పూజల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఈవో లత కోరారు.

## పుష్ప పల్లకిలో శ్రీ మహిషాసుర మద్దిని అలంకరణలో ఊరేగిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ..!



ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థానం ఎల్లమ్మ తల్లి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు పుష్ప పల్లకి లో శ్రీ మహిషాసుర మర్దినిఅలంకరణలో ఊరేగించారు.శ్రీ మూలస్థానం ఎల్లమ్మ ఆలయంలో ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం గావించి, పుట్టు వస్త్రాలు కట్టి బంగారు ఆభరణములు సువాసనలు గొలిపే,పుష్పాలతో అలంకరించి,ధూప, దీప ,నైవేద్య,కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు.మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగాతిరుమల నివాసి మన్యం ముని రెడ్డి వ్యవహరించారు.వీరికి ఆలయ ఈవో కె .మమత,ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డితీర్థ ప్రసాదాలు ఇచ్చి సత్కరించిరి.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఎం. గోపీనాథ్, ఎం.యోగానందం , ఎం. గోపాల్ రెడ్డి ,ఆర్. వెంకట ముని ,యు.భారతి, డి. మునిరత్నమ్మ ,కే .దుర్గ ,పి.పాపమ్మ జి .దేవి, బి వి .స్వప్న ,పి పద్మావతి పాల్గొన్నారు.

## అంజూరు శ్రీనివాసులకు వైసీపీ నేతల శుభాకాంక్షల వెల్లువ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడిచిత్తూరు జిల్లా వైసీపీ ప్రధానకార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నంనిర్మలమ్మ, మండలపార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం కలిసి అంజూరు శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపగా, అంజూరుశ్రీనివాసులుఅందరి స్నేహం, ఆదరణ తనకు గొప్ప బలం అని తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా అంజూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా నివాసం వద్ద మిత్రులు పార్టీ నాయకులు యూనియన్ సంఘాల నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ముందుగా జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రముతో సత్కరించి స్వామి అమ్మ వాళ్ళ తీర్థ ప్రసాదం అందజేశారు.అంజూరు తారక శ్రీనివాసులు నివాసం వద్ద ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ టైలర్స్ అసోసియేషన్ బలిజ సంఘం నాయకులు ఆధ్వర్యంలో భారీ జన్మదిన కేకు కట్టసి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్సార్సీపిహొహొయూత్ సురా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, ఉన్నాం నిర్మల,డాక్టర్ యశ్వంత్ రెడ్డి,కోవి చంద్రయ్య నాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి,కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, చంద్ర రాజు, పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, ఫటాన్ ఫరీద్,గోర, లీలా కుమార్, పసుల కృష్ణయ్య, మొగరాల గణేష్, సెన్నీరు కుప్పం శేఖర్, పత్తి మణి సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ ,బాల్ శెట్టి విజయ్ శేఖర్, డాక్టర్ శంకర్, మునికిష్టారెడ్డి, ఆర్కాట్ శేఖర్, ఆర్కాట్ ముత్తు, పూడి రవికుమార్, చింతామణి పాండు, లక్ష్మీపతి, కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, గంగాధరం, పాలమంగళం రవి, వల్లం గోపి, ఆర్కాట్ శంకర్, పెరుమాళ్ చౌదరి, శంకర్, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహులు, రోశయ్య, పట్టాభి, ఉదయ్ కుమార్, రామకృష్ణ, శ్రీని వాసులు, సునీల్ కుమార్, సుధాకర్, మైనార్టీ సెల్ నాయకులు మహబూబ్ బాషా, గఫూర్,ఫజల్, ఆరిఫ్, జీలానీ, సాగిరాభి,సాదిక్ బాషా,ఫిరోజ్ ,బావాజీ, షాకీర్, యాకూబ్, సాగర్ బి, షర్మిల ఠాగూర్, షఫీ, టైలర్స్ అసోసియేషన్ నాయకులు, చాంద్ భాష, ఆవుపాటి శ్రీనివాసులు, సుబ్రహ్మ ణ్యం, కోటి,జుఫ్రుల, రాజా,నాగేంద్ర, పవిత్ర, పాల్గొన్నారు.

## మధుమేహంపై అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : రేణిగుంట రైల్వే పెన్షన్ అసోసియేషన్ కార్యాలయంలో మధుమేహం (డయాబెటిస్) వ్యాధిపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూట్రీషియన్ జె.సి.



రెడ్డి పాల్గొని మధుమేహ వ్యాధి లక్షణాలు, నివారణా మార్గాలపై వివరించారు. సికింద్రాబాద్ ఏఐఆర్ఆర్ఎఫ్ డివిజనల్ ప్రెసిడెంట్ డాక్టర్ కర్ర యాదవ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి జి.జయంత్‌కుమార్, బ్రాంచ్ చైర్మన్ హసన్ సాహెబ్, ట్రెజరర్ ఏ.అన్బు, ఆఫీస్ బేరర్లు జి.రాజేంద్రప్రసాద్, రవీంద్రబాబు, పి.ఆర్.రెడ్డి, అప్పారెడ్డి, వి.షణ్ముగం, వి.రామమూర్తి, పి.వెంకటేశ్వర్లు, మణి, ఆర్.ఎస్.జ్ఞానశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దగ్గుబాటి పురందేశ్వరి దంపతులకు వీడ్కోలు పలికిన చంద్రప్ప



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : భాజపా రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వెంకటేశ్వరరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమల విచ్చేశారు తిరిగి రాబోయే సమయంలో రేణిగుంట విమానాశ్రయంలో వీరికి తిరుపతి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప వీడ్కోలు పలికారు. ఈ సందర్భంలో డాక్టర్ చంద్రప్ప తనయుడు తరుణ్ పురందేశ్వరి దంపతులను శ్రీకాళహస్తి ప్రసిద్ధ కలంకారి వస్త్రము సమర్పించి ఘనంగా సత్కరించారు.

## శ్రీకాళహస్తీశ్వరుని నిత్యాన్నదాన పథకానికి విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ రెబ్బ సునీల్ కుమార్ రూ.50,001/- విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు అంతరాలయ దర్శనం కల్పించి, స్వామివారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు.



## శ్రీ వేదనారాయణ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయండి




నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి– నాగలాపురం

నాగలాపురం మండల కేంద్రం లోని సుప్రసిద్ధ టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ వేదవల్లి సమేత శ్రీ వేదనారాయణ స్వామి ఆలయం రెండేళ్లుగా జీర్ణోదరణ పనులు నత్త నడకన సాగుతోందని గ్రామంలోని వర్తక సంఘ సభ్యులు, వ్యాపారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయంలో జీర్ణోదరణ పనులు చేయడంలో టీటీడీ అధికారుల నిర్లక్ష్య వైఖరిని ప్రజలు తప్పు పడుతున్నారు. శ్రీ మత్స్య అవతారం మూర్తి వేదనారాయణ స్వామి ఆలయంలో ప్రతి ఏటా జరిగే సూర్య పూజ తెప్పోత్సవాలు, శ్రీ వేదనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు రెండేళ్లుగా ఆగిపోయాయని భక్తులు ఆరోపిస్తున్నారు. స్వామివారి దర్శనం కోసం టీటీడీ అధికారులు ప్రత్యామ్నాయంగా బాలాలయం ఏర్పాటు చేసి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ వేదనారాయణ స్వామి ఆలయానికి గొప్ప చరిత్రగా చెప్పబడుతున్న సూర్య పూజ తెప్పోత్సవాలు ఆగిపోవడం బాధాకరంగా ఉందని పాదయాత్ర భక్తులు, మండలంలోని గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలోనే వర్తక సంఘ సభ్యులు స్థానికులు కొందరు ఆలయానికి వెళ్లి ఆలయ ఇన్స్పెక్టర్ను కలసి వినతి పత్రం సమర్పించాలనుకుని వెళ్లారు. ఆలయ సమస్యల వినతి పత్రాన్ని తీసుకోవడానికి ఇన్స్పెక్టర్ చంగల్ రాయలు నిరాకరించారు. దీంతో వర్తక సంఘం వారు, గ్రామస్తులు కలసి వినతి పత్రాన్ని ధ్వజస్తంభం వద్ద ఉన్న ఆలయ హుండీలో సమర్పించారు. టీటీడీ అధికారులు జీర్ణోద్ధరణ పనుల అభివృద్ధిపై దృష్టి సారించి త్వరగా పూర్తిచేయాలని, ఆలయంలో జరుగు విశేష పర్వదినాలను యధావిధిగా కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలని నాగలాపురం ప్రజలు కోరుతున్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలు పది రోజుల పాటు ఘనంగా నిర్వహించిన లోక( కల్కి) పౌండేషన్

ప్రజాభూమిప్రతినిధి(గజేంద్ర) – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం వరదయ్యపాలెం, గోవర్ధనపురం, లోకా ఫౌండేషన్ కార్యాలయం (బిల్వ) లో సెప్టెంబర్ 22 నుండి పది రోజులపాటు అత్యంత వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. శ్రీ దుర్గాదేవి అమ్మవారిని శ్రీ సువర్ణ కవచ దుర్గా దేవి, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, శ్రీ గాయత్రి దేవి, శ్రీ అన్నపూర్ణ దేవి, శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి, శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ కామాక్షి దేవి, శ్రీ సరస్వతి దేవి, శ్రీ మహిసాసుర మర్ధిని, శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలతో వేద పండితులు మోహన్ స్వామి పూజలు, గ్రామస్థుల కోలాటాలు, నృత్య ప్రదర్శనలతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ పూజలకు వరదయ్యపాలెం గ్రామ ప్రముఖులు పలువురు ఉభయ కర్తలుగా పాల్గొన్నారు. చివరి రోజున నవ దుర్గల ఊరేగింపు, రాజరాజేశ్వరి అమ్మవారి పూజలతో పాటు , భరత నాట్యం, పిల్లల దసరా వేషాలతో తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజలలో వరదయ్యపాలెం గ్రామ ప్రజలతో పాటు పరుసర ప్రాంత భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోకా ఫౌండేషన్ ప్రతినిధులు ఆచార్య ఆనంద గిరి, లక్ష్మీ దాసజీ, లోకేష్ దాసజీ, అరుణ్ దాసాజీ, సునీల్ జి బొప్పన రమేష్, సేవక్ కళ్యాణి, రమణ, శ్రీకాంత్ సిబ్బంది శరత్, వాసు, దిలీప్ ఖాదర్ బాషా, తదిరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 సమగ్ర అవగాహన కార్యక్రమాలు






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాల భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" పేరుతో నెల రోజులపాటు సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమంలోని 2వ వారపు భాగంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఎం. సుగుణమ్మ, టిటిడి మెంబర్ పానబాక లక్ష్మి, మునికృష్ణ, డిప్యూటీ మేయర్, ఇతర సీనియర్ ట్రేడ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో తిరుపతిలో ర్యాలీ నిర్వహించబడింది. వాణిజ్య పన్ను శాఖ అధికారులు ఇంటి సామగ్రి, వస్త్రాలు, రెడీమేడ్స్, ట్రాక్టర్లు, ఔషధాలపై తగ్గించిన జీఎస్టీ రేట్లను వివరించి, ముందు ధర %-% తర్వాత ధర పోలికలతో ఫ్లయర్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఎం. సుగుణమ్మ, పానబాక లక్ష్మి, మునికృష్ణ ఖాదీ సంత, త్యాగరాజ మండపం వేదికపై జీఎస్టీ 2.0 ఫ్లయర్స్‌ను ఆవిష్కరించారు. టెక్స్టైల్స్, రెడీమేడ్స్‌పై తగ్గించిన జీఎస్టీ రేట్లను వివరించి, వినియోగదారులకు ఫ్లయర్లు పంపిణీ చేశారు. హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖతో కలిసి "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" ఫ్లెక్సీలను ప్రదర్శించారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో, శ్రీసిటీ సర్కిల్, గూడూరు సర్కిల్ తో కలిసి శ్రీసిటీ ప్రాంతంలోని యూనిట్స్‌తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ఇంటి సామగ్రి, వస్త్రాలు, రెడీమేడ్స్, ట్రాక్టర్లు, ఔషధాలపై తగ్గించిన జీఎస్టీ రేట్లను వివరించి, ముందు ధర %-% తర్వాత ధర పోలికలతో ఫ్లయర్లను పంపిణీ చేశారు. లేపాక్షి, తిరుపతి మేనేజర్ ఆధ్వర్యంలో శ్రీనివాసం, విష్ణునివాసం, తిరుపతిలో ఓ డి ఓ పి మేళా నిర్వహించబడింది. వాణిజ్య పన్ను శాఖ అధికారులు హ్యాండీక్రాఫ్ట్స్, టెక్స్టైల్స్, రెడీమేడ్స్‌పై జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పించారు. వినియోగదారులు మరియు వ్యాపారుల టెస్టిమోనియల్స్ సేకరించబడ్డాయి. ట్రాక్టర్ ర్యాలీలు, రైతుల అవగాహన కార్యక్రమాలు వడమాల పేట మండలంలో ఎంఎల్ఏ గాలి భాను ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి, ఎంపీడీవో ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి సర్కిల్ తో కలిసి ట్రాక్టర్ ర్యాలీ, రైతుల అవగాహన శిబిరం నిర్వహించబడింది. వల్లివేడు (పాకాల మండలం), అబాకా పంచాయతీ (సూల్లూరుపేట మండలం)లో కూడా ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పాకాల బస్ స్టాండ్‌లో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, వ్యవసాయ అధికారి సమన్వయంతో కార్యక్రమం జరిగింది. రైతులు, వ్యాపారుల టెస్టిమోనియల్స్ సేకరించబడ్డాయి. అదేవిధంగా వ్యవసాయ పరికరాల ప్రదర్శన వడమల్పేట మండలంలో నిర్వహించబడింది. ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, గ్రామ సచివాలయ బృందాలు మరియు వాణిజ్య పన్ను శాఖాధికారుల సమన్వయంతో కొటపోలూరు పంచాయతీ (సూల్లూరుపేట మండలం), వల్లివేడు గ్రామం (పాకాల మండలం), మెట్టు సచివాలయం (చిట్టమూరు మండలం), అబాకా పంచాయతీ (సూల్లూరుపేట మండలం), పాకాల బస్ స్టాండ్ రిలయన్స్ మార్ట్లో ఇంటింటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ముందు ధర %-% తర్వాత ధర పోలికలతో ఫ్లయర్లు పంపిణీ చేశారు. ఎంపీడీవోలు, డిప్యూటీ తహసీల్దార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో– తుడా సమావేశ మందిరం, చిన్నగొట్టిగల్లుబీ ఎర్రవారిపాలెం, పెద్దేటిపాకం సచివాలయం (సత్యవేడు మండలం)లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ప్రజలకు ఫ్లయర్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచులు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో– మంగంపాడు సచివాలయం (సూల్లూరుపేట)బీ ఎర్రవారిపాలెం, బాలయపల్లి (గూడూరు సర్కిల్), కుదిరి గ్రామపంచాయతీ (సూల్లూరుపేట), అబాకా గ్రామపంచాయతీ (సూల్లూరుపేట), చింతవరం గ్రామం (చిల్లకూరు మండలం) లో సమావేశాలు నిర్వహించి, ఇంటి సామగ్రి, వస్త్రాలు, రెడీమేడ్స్, ట్రాక్టర్లు, ఔషధాలపై తగ్గించిన జీఎస్టీ రేట్లను వివరించారు.

# సామాన్య భక్తులకు పెద్దపీట

- భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి
- మాడ వీధుల్లోని గ్యాలరీలలో షెల్టర్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాల పరిశీలన
- టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్





ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

శ్రీవారి దర్శనార్థం విచ్చేసే సామాన్య భక్తులకు మరింత మెరుగ్గా శ్రీవారి దర్శనం, వసతి, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు రెండవసారి శ్రీవారి సన్నిధిలో ఈవోగా అవకాశం ఇవ్వడం తన అదృష్టం అన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారి వాహన సేవలు దర్శించుకున్నారన్నారు. భక్తులకు టిటిడి అందించిన అన్న ప్రసాదాలు, రవాణా, పారిశుద్ధ్యం, భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, తదితర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా గరుడసేవ నాడు ఉదయం ఎండ తీవ్రత, మధ్యాహ్నం మూడు సార్లు వర్షం పడిందన్నారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడగా, వారి విజ్ఞప్తి మేరకు నాలుగు మాడ వీధిలోని గ్యాలరీలలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా షెల్టర్లు ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అనంతరం పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

శ్రీనివాస్ – కడప

ప్రశ్న : రూ.300/– ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు నెలలో ఒక్కరోజు ప్రత్యేకంగా విడుదల చేయండి.

ఈవో : పరిశీలిస్తాం

శంకరయ్య గౌడ్ – హైదరాబాద్

ప్రశ్న : నవంబర్ 14 నుండి 16వ తేదీ వరకు పరకామణి సేవ బుక్ చేసుకున్నాం. కానీ 14వ తేదీ రిపోర్టు చేయాలని ఉంది.

ఈవో : సాఫ్ట్ వేర్ లో మార్పులు చేసాం, నవంబర్ 13వ తేదీ రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

మల్లేశ్వరరావు –పల్నాడు

ప్రశ్న : ప్రభుత్వ ఉద్యోగులకు వారి వారి లెటర్ తో సంవత్సరంలో ఒకసారి శ్రీవారి దర్శనం కల్పించండి.

ఈవో : ఇప్పటికే రూ.300/– ఎస్ఈడి టికెట్లు ఆన్ లైన్ లో, తిరుపతిలో కరెంటు బుకింగ్ ఎస్ఎస్ డి టికెట్లు జారీ చేస్తున్నాం. శ్రీవారి దర్శనానికి వీటిని పొందవచ్చు.

శ్రీనివాస్ – మెట్టపల్లి

ప్రశ్న: లడ్డు ప్రసాద సేవ తిరిగి ప్రవేశపెట్టండి.

ఈవో: కొన్ని కారణాల వల్ల లడ్డు ప్రసాద సేవ ఆపివేశం.

వీరబాబు – కాకినాడ

ప్రశ్న: అలిపిరి శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో నడిచి వచ్చే భక్తులకు నిరంతరాయంగా దర్శనం టోకెన్లు మంజూరు చేయండి.

ఈవో: ప్రతిరోజు 16 నుండి 24 వేల వరకు ఎస్ ఎస్ డి టోకెన్లు జారీ చేస్తున్నాం.

నాగేశ్వరరావు – తిరుపూర్

ప్రశ్న : వెండి వాకిలి నుండి బంగారు వాకిలి వరకు భక్తులను మధ్య తోపులాట ఎక్కువగా ఉంది. అక్కడ విధుల్లో ఉన్నవారు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు.

ఈవో : వెండి వాకిలి నుండి బంగారు వాకిలి వరకు భక్తులతో ఏ విధంగా ప్రవర్తించాలి అనే దానిపై శ్రీవారి సేవకులు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. శ్రీవారి దర్శనానికి 20 గంటలకు పైగా భక్తులు వేచి ఉంటారు. కావున ఒక్క నిమిషం పాటైనా స్వామి వారిని చూడాలనుకుంటారు. క్యూలైన్లు సాఫీగా ఉండేలా చర్యలు చేపడతాం.

కృష్ణ చైతన్య – ఖమ్మం

ప్రశ్న : లక్కీ డిప్ ద్వారా శ్రీవారి సేవలు పొందాం. తిరుమలలో వసతిని ఆన్లైన్ లో బుక్ చేసుకున్నాం. గదులు పొందేందుకు నిర్ణీత సమయం కంటే రెండు గంటలు అధిక సమయం ఇవ్వండి.

ఈవో : పరిశీలిస్తాం.

గీతా కుమారి – పశ్చిమగోదావరి

ప్రశ్న : సెప్టెంబర్ 16 నుండి 30వ తేదీ వరకు సీనియర్ శ్రీవారి సేవకులుగా సేవలు అందించాం. హరినామ సంకీర్తన వద్ద అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పోలీస్ వారి కుటుంబ సభ్యులను అనుమతించారు, మాకు గేట్ తీయలేదు.

ఈవో : 3500 మంది శ్రీవారి సేవకులు బ్రహ్మోత్సవాలలో అత్యద్భుతంగా భక్తులకు సేవలు అందించారు. ప్రత్యేకంగా గరుడసేవనాడు అందించిన సేవలకు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది వల్ల ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

హరికృష్ణ –ఖమ్మం మాధురి– హైదరాబాద్

ప్రశ్న : అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్లైన్లో ప్రతినెలా ఇవ్వాలి. ఒకసారి పొందితే ఆరు నెలల వరకు పొందేందుకు అవకాశం లేదు, కావున ప్రతినెల అవకాశం కల్పించండి.

ఈవో : చాలామంది భక్తులు అంగప్రదక్షిణ టికెట్ల జారీపై తనను సంప్రదించారని, టిటిడి బోర్డు మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

అలేఖ్య హైదరాబాద్

ప్రశ్న : వయోవృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతి నెల టోకెన్లు జారీచేయండి. మూడు నెలలకు ముందు బుక్ చేసుకుంటే వారు అనారోగ్య కారణాల వలన రాలేకపోతున్నారు.

ఈవో : ఎక్కువ మంది భక్తులకు మేలు చేయాలనేదే ముఖ్య ఉద్దేశం. మీరు చెప్పిన అంశాన్ని పరిశీలిస్తాం.

అరుంధతి – హైదరాబాద్ సుబ్బలక్ష్మి – హైదరాబాద్

ప్రశ్న : వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇదివరకు తిరుమలలో ప్రతిరోజు కేటాయించే విధంగా దర్శన టోకెన్లు కేటాయించండి. ఆన్లైన్లో మూడు నెలలకు ముందు కాకుండా 15 రోజులకు ముందు విడుదల చేయండి.

ఈవో: పరిశీలిస్తాం.

హరి ప్రసాద్ తిరుపతి

ప్రశ్న : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కొందరు దళారులు టిటిడి ఉద్యోగులు దర్శనం ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నారు దర్శనం ఇప్పించకపోగా, తిరిగి డబ్బులు ఇవ్వలేదు.

ఈవో : ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా టిటిడి ఉద్యోగులు, దళారులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ, సిఈ సత్యనారాయణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేలా చూడాలి

## -ఎస్పీ సుబ్బారాయుడు ను కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా ఎస్పీ సుబ్బారాయుడును కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆదిమూలం తిరుపతి లోని ఎస్పీ కార్యాలయానికి చేరుకొని ఎస్పీ సుబ్బారాయుడును మర్యాద పూర్వకంగా కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. తిరుపతి జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన సుబ్బరాయుడుకు ఎమ్మెల్యే ఆదిమూలం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ఎస్సీ వెనుకబడిన నియోజకవర్గమని, తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతంలో ఉందని ఎస్పీకి వివరించారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ఎలాంటి శాంతి భద్రత సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన వినతులకు ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# అంబేడ్కర్ విగ్రహ దహనం ఘటనపై కేవీపీస్ ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అక్టోబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు డా. బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని బహిరంగంగా దహనం చేసిన ఘటనపై తిరుపతి జిల్లా కెవిపిఎస్ ఉపాధ్యక్షుడు దేశాండి అరుణాచలం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం విగ్రహ ధ్వంసం మాత్ర వే కాదు, దళితుల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులపై నేరుగా దాడి అని పేర్కొన్నారు. గ్రామస్తులు తమ సొంత కృషితో, ఆర్థిక సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని ధ్వంసం చేయడం దళిత సమాజానికి తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. ఈ ఘటనకు ముందే కొంతమంది రాజకీయ నాయకులు విగ్రహ స్థలంపై అభ్యంతరాలు వ్యక్తం చేసి, తొలగించాలని హెచ్చరించారని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పదేపదే చోటు చేసుకోవడంఆందోళనకరమని, డా.అంబేడ్కర్ విగ్రహాలపై దాడులు అణగారిన వర్గాల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనపై ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకుని, పక్షపాతం లేకుండాసమగ్రవిచారణ జరిపి, నిందితులను శిక్షించడమే కాకుండా ధ్వంసమైన విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన దళితుల గౌరవాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు.

# గ్రామ సభలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం

నాగలాపురం మేజర్ పంచాయతీలో సర్పంచ్ చిన్న దొరై సుధా, బి కే బెడులో సర్పంచ్ మదన్ మోహన్ రెడ్డిల అధ్యక్షతన శుక్రవారం గ్రామసభలు జరిగాయి. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, స్వచ్ఛతాహి సేవ, తాగు నీటి సమస్య, పారిశుద్ధ్యం, పెండింగ్ సర్వేలను పూర్తి చేయడంపై చర్చించారు. అభివృద్ధి పనులు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళిక వంటి అంశాలపై సర్పంచ్ లు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలతో కలిసి సమస్యలపై చర్చించారు. సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ప్రజలకు పంచి అవగాహన కల్పించారు. సూపర్ జీఎస్టీతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని పంచాయతీ కార్యదర్శి శంకరయ్య అన్నారు. బయట కొడియంబేడు కార్యదర్శి పూర్ణిమ, వార్డు సభ్యులు చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 7న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారావారిపల్లి కి రాక..!

## -నారావారిపల్లెలోఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారావారిపల్లెకి రానున్న సందర్భంగా నారావారిపల్లెలో అన్ని ఏర్పాట్లను శాసనసభ్యులుపులివర్తి నానిపరిశీలించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామ్మూర్తి నాయుడు 11వ నెల విస్తర కార్యక్రమం ఈనెల 7వ తేదీ నారావారివల్లెలో జరుగు సందర్భం గారాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా నారావారి పల్లికి వస్తున్న సందర్భం గాఅన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమం లో జిల్లాఎస్పీ, జాయింట్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీతో కలిసి భద్రతా ఏర్పాట్లును పరిశీలించారు.ఏ రంగం పేట హైస్కూల్ వెనుక భాగంలో హెలిప్యాడ్‌ను పరిశీలించారు. రామ్మూర్తి నాయుడు ఘాట్ వద్ద జరుగుతున్నపనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.కార్యక్రమానికి నారావారిపల్లి గ్రామానికి వచ్చే అభిమానులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,ట్రాఫిక్ అంతరాయం లేకుండా,పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులకు తెలిపారు.కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజనం,త్రాగునీరు కొడత లేకుండాచూడాలని స్థానిక నాయకులకు తెలియజేశారు. గ్రామ పరిసరాలు మొత్తం రోడ్డుకిరువైపులా శానిటేషన్ చేయాలని అధికారులకు తెలిపారు.



# అంబేడ్కర్ విగ్రహ దహనం ఘటనపై సర్పంచ్ రమణయ్య అగ్రహం

ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం



చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అక్టోబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు డా. బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని బహిరంగంగా దహనం చేసిన ఘటనపై తిరుపతి సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం తొండూరు సర్పంచ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా కోరారు. ఇది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదు, దళితుల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులపై నేరుగా దాడి అని అన్నారు. గ్రామస్తులు తమ సొంత కృషితో, ఆర్థిక సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని ధ్వంసం చేయడం దళిత సమాజానికి తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని జాతీయ ఎస్ సి కమిషన్ ను మీడియా పరంగా కోరారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి రక్షణ కల్పించాలి
- అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం నిరసన
- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:

వెదురు కుప్పం మండలం దేవలంపేట ప్రధాన కూడలి వద్ద ఉన్న ప్రపంచ మేధావి, భారతదేశపు రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేదని రాజ్యాంగని రద్దు చేస్తామని ప్రకటించిన బిజెపి నిరంతరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. దేశానికి దశాబ్ దిశ నిర్దేశించిన రాజ్యాంగానికి కూడా రక్షణ లేకపోతే మామూలు జనాలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు నిరంతరం మహిళలపై దళితులపైన బడుగు బలహీన వర్గాల పైన దాడులు జరుగుతున్న రాష్ట్రంలో కూటమి



ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఎక్కువని చేస్తూ పొలాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడం అలవాటుగా మారిపోయింది. పార్టీలకతీతంగా ఇలాంటి ఘటనలపై పోలీసు అధికారుల నిష్పత్తిపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

## వైసిపి యూత్ అధ్యక్షులును సన్మానించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం యువత అధ్యక్షులుగా ఎన్నికైన మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి దుశ్యాల్వాతో సత్కరించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపు కోసం యువతతో కలిసి పనిచేయాలని తెలిపారు యువకుడు ఉత్సాహవంతుడు అందరినీ కలుపుకొని పోయే తత్వం పట్టుదల దీక్ష ఉన్న వ్యక్తికి పట్టణ యువత అధ్యక్షులుగా నియమించడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం పెద్దలు సూచనలతో యువతను కలుపుకొని వైఎస్ఆర్సిపి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కిష్టయ్య శ్రీనివాసులు నాయుడు చందు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులుకు పుట్టిన రోజు వేడుకలు

### - ఉన్నం వాసుదేవ నాయుడు దంపతులు,



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గం దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వైయస్సార్సీపీ కార్యకర్త ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిలఎం మనీ సుబ్రహ్మణ్యం అంజూరు శ్రీనివాసులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎం మనీ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైభవంగా తోట సవారి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమలలో శుక్రవారం సాయంత్రం తోట సవారీ అనే ప్రత్యేకమైన పండుగ ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరుపుకుంటారు. ఈ పండుగను వార్షిక బ్రహ్మోత్సవాల తర్వాత రోజు జరుపుకుంటారు, అక్కడ ఊరేగింపు దేవతలను అనంతాళ్వార్ ఉద్యానవనాలకు తీసుకువెళతారు. పురాణాల ప్రకారం, శ్రీ వెంకటేశ్వరుడు మరియు ఆయన భార్య ఇద్దరూ అనంతాళ్వార్ భక్తిని పరీక్షించే లక్ష్యంతో, మారువేషంలో ఆయన పెంచిన పూల తోటను నాశనం చేస్తారు. అనంతాళ్వార్ దేవిని మారువేషంలో ఉన్న అశ్వథ చెట్టుకు కట్టేస్తాడు, శ్రీ వెంకటేశ్వరుడు తప్పించుకుని, అపసవ్య దిశలో పరిగెత్తి, గర్భగుడిలోకి అదృశ్యమవుతాడు. అనంతాళ్వార్ తన తప్పును గ్రహించి, చెట్టుకు కట్టబడిన దేవిని విప్పి, ఆమెను శ్రీవారితో తిరిగి కలిపేందుకు పూల బుట్టలో మోసుకెళ్తాడు. ఆయన భక్తికి ముగ్ధుడైన శ్రీవారు తన భక్తుడికి ప్రతి సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల తర్వాత అనంతాళ్వార్ ఉద్యానవనాలను సందర్శించే వరం ఇస్తాడు. శుక్రవారం సాయంత్రం కూడా అదే సంఘటన పునరావృతం అయింది, ఇది భక్తులకు దృశ్య విందును అందించింది. ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు అందరూ హాజరయ్యారు.

## జీఎస్టీ 2-0 పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమిప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండల కేంద్రంలోని తెలుగుదేశం మండల అధ్యక్షులు నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన 2.0 జిఎస్టి పై ఏ వస్తువులు మీద పన్నులు తగ్గినవో ప్రజలకు, దుకాణ యజమానులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి గురువారెడ్డి , గుణాయాదవ్, క్రిష్ణవేణి, మహేష్ రెడ్డి, రాచటి సుబ్రహ్మణ్యం, మునెయ్య సుబ్రహ్మణ్యం, నారాయణ, మనోహర్ నాయుడు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సామాన్యుల గోడు టిటిడి పట్టించుకోవాలి: బివి రాఘవులు

- 408వ రోజుకు చేరుకున్న శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల శిబిరం
- కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

మానవసేవే మాధవసేవ అంటూ ప్రతినిత్యం ప్రచారం చేసే తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల పట్ల కనీసం దయ దాక్షిణ్యం లేకుండా ప్రవర్తించటాన్ని ఎవరూ హర్షించరని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల దీక్షా శిబిరాన్ని టిటిడి పరిపాలనా భవనం వద్ద శుక్రవారం నాడు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులను ఉద్దేశించి బివి రాఘవులు ప్రసంగిస్తూ చిరు వ్యాపారుల ఉపాధిని టిటిడి దెబ్బతీయడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. కనీసం న్యాయంకై 14 నెలలుగా దీక్షలు జరపాల్సిన దుస్థితి తిరుపతిలో ఎందుకు ఏర్పడిందని ఆయన ప్రశ్నించారు. 25 ఏళ్లుగా శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు రక్షకులుగా వ్యవహరిస్తూ వారి దాహార్తిని, ఆకలిని తీరుస్తూ, శేషాచలం అడవులను అక్రమంగా నరికి వేస్తున్న స్మగ్లర్లని వందల మందిని పట్టించిన వారిని భక్తులకు ఆపద సమయాల్లో ఆదుకుంటున్న వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన టిటిడి అధికారులు వారి కడుపు కొట్టడం దారుణమని విమర్శించారు. టీటీడీ ఉన్నతాధికారుల తీరును వీరు విశ్వసించే స్వామివారు సమర్థిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ నాయుడు లాంటి మీడియా ప్రముఖుడు, అనిల్ కుమార్ సింఘాల్ లాంటి సీనియర్ ఉన్నతాధికారి ఉన్న చోట పేదలు 408 రోజులుగా నిరసన దీక్షలు సాగించటం సమంజసం కాదని అన్నారు. టీటీడీ పాలకమండలి, యాజమాన్యం తక్షణం స్పందించి శ్రీవారి మెట్టు వ్యాపారుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని బివి రాఘవులు విజ్ఞప్తి చేశారు. దేవుని సన్నిధిలో 14 నెలలుగా న్యాయం కోసం పేదలు శిబిరాలు నిర్వహించుకోవలసిన దుస్థితిని కల్పించడం పాలకపక్షాల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర, యూనియన్ నాయకులు మధు, చిట్టిబాబు, చిరంజీవి, గణేషు, యుగంధర్, రాంబాబు, మల్లికార్జున్, ప్రకాష్, శేఖర్ లతోపాటు పలువురు వ్యాపారులు దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.

## మహా పూర్ణాహుతితో శ్రీ దశ మహా దినోత్సవాలు సమాప్తి

### -శ్రీ మాతాజీ వారి కి 500 కేజీల పుష్పాలతో భక్తి పూజ



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ దశమహా దేవతల దినోత్స వాలు ముగిసాయి. ఆలయ ప్రాంగణంలో 108 రకాల విశిష్ట సుగంధ ద్రవ్యములతో మహా పూర్ణాహుతి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి మహాస్వామినీ వారు నిర్వహించారు. అఖిల భారత హిందూ మహాసభ నేషనల్ జనరల్ సెక్రటరీ ప్రొ. జి.వి.ఆర్ శాస్త్రి దేశ శ్రేయస్సులి కొరకు పూజ్య మాతాజీ వారి ఆశీస్సులతో మహా చండీయాగం నిర్వహించారు. లిఅపోలో హాస్పిటల్స్ ఫైనాన్స్ అధికారి,లిశ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ , టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ మాజీ డైరెక్టర్ శ్రీ విభీషణ శర్మ పీఠం కార్యక్రమాలలో పాల్గొన్నారు. కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి ఆధ్వర్యం లో మాతాజీ శ్రీ రమ్యానంద భారతి మహాస్వామిని వారికి అనేక రకాల 500 కిలోల పుష్పాలతో శక్తి పూజలినిర్వహించారు. ఈ సందర్భంగా కుర్తాళం పీఠాధిపతి వారు మాట్లాడుతూ అమ్మవారు మహిమాన్వితమైన దేవత అని అమ్మవారిని పూజిస్తే మన కష్టాలు తొలగి కోరిన కోరికలు నెరవేరుతాయి అన్నారు. సాయంత్రం పీఠం ప్రధాన దేవత శ్రీ మరకత శక్తి కాళీ అమ్మవారికి దర్బారు సేవ, సమీపూజ మరియు లిరాక్షస సంహార ఘట్టం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



## ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో నగదు లోన్లు రైతులకు లేదా?

ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు

తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో రాజస్థాన్ సెట్లుకు నగదు లోన్లు ఇస్తారా రైతులకు లేదా అని అధికారులను రైతన్న లు నిలదిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల పరిధిలో ఉన్న బంగారమ్మ గుడి సమీపంలో ఉన్న తంగేళ్లపాలెం పిఎసిఎస్ కేంద్రం లో రైతులు సబ్సిడీ కోసం బంగారు నగలు కానీ, తన పొలం పట్టా పాస్ బుక్ తీసుకుని వస్తే నగదు ఇవ్వకుండా రాజస్థాన్ సేట్లుకు మాత్రం ఒక గ్రాము కు 7,000 ఇస్తున్నారు అని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. సదరు విషయంపై రైతులు అడిగితే గ్రాము కు 6100 ఇస్తాము అది కూడా అడిగితే.. డబ్బులు లేవు ని,రైతుల చెప్పుతున్నారు. రైతులు పిఎసిఎస్ కేంద్రంలో రాజస్థాన్ సేట్లుకు మాత్రం అధిక మొత్తంలో నగదు విస్తున్నారు అని సమాచారం. కమిషన్కు కక్కుర్తి పడి అధికారులు రైతులకు లోన్లు ఇవ్వకుండా రాజస్థాన్ సేట్లుకు లోన్లు ఇవ్వడం ఆంతర్యం ఏమిటి ని రైతన్నలు ఆవేదనా తెలిపుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే తంగేళ్లపాలెం పిఎసిఎస్ లో జరుగుతున్న అవినీతిపై దృష్టి పెట్టి రైతులకు న్యాయం చెయ్యాలని రైతన్నలు వేడుకుంటున్నారు.



## వైభవోపేతంగా శ్రీ కాళీ కాలభైరవ కళ్యాణం

### లిఉభయ దారులుగా సర్పంచ్లిరామచంద్రారెడ్డి దంపతులు, న్యాయవాది లీలాకృష్ణ దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం

శరన్నదనరా మహొాత్సవాల్లో భాగంగా సందర్భంగా రామచంద్ర పురం మండలం చిట్టత్తూరు కాళేపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి సమీపంలోని సురభి గోసంరక్షణశాలలో గురువారం శ్రీ కాళీ కాల బైరవ కళ్యాణం వైభవోపేతంగా శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో అర్చకులు నిర్వహించారు



కళ్యాణోత్సవం ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది లీలా కృష్ణ దంపతులు, తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు అమ్మవార్లను పలు రకాలు పుష్పాలు నూతన వస్త్రాలు దరింపజేసి దేదీప్య మానంగా స్వామి స్వామివార్లను అందంగా అలంకరించి శాస్త్రోక్తంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలువేద మంత్రోచ్ఛారణల నడుమ కళ్యాణ తంతును నిర్వహించారు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవానికి దంపతులు పాల్గొని పునీతులయ్యారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాదాలు అందజేశారు దేవదేవుని కళ్యాణం తిలకించండం పూర్వజన్మ సుకృతంమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది తారకరామ, వెంకటరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పవన్,హరి, యుగంధర్, మురళి మోహన్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి, రామిరెడ్డి, చంద్రారెడ్డి, చెంగల్ రాయరెడ్డి, దామోదర రెడ్డి, వివిధ మండలాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని శిక్షించండి

- –చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడొద్దు
- –భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేవట్టండి
- –పోలీస్ అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:

గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగలను గుర్తించి, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం వెనుకాడొద్దని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కోరారు. శుక్రవారం చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేటలో గురువారం రాత్రి రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తక్షణం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావిని అవమానపరుస్తూ ఆ మహనీయుని విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగలను గుర్తించి, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం వెనుకాడొద్దని ఆయన పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. భారత రాజ్యాంగాన్ని రచించి, దేశానికి మార్గ నిర్దేశం చేసి, సంఘ సంస్కర్తగా, కుల నిర్మూల కోసం పోరాడటంతో పాటు దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఘనతను ప్రపంచం కీర్తిస్తుంటే, భారతీయ పౌరులమైన మనము ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడాన్ని తాను ఖండిస్తునమన్నారు. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని ప్రతి ఒక్కరూ తప్పు పట్టాలని, ఐక్యంగా ముక్తకంఠంతో ఖండించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# శ్రీవారి పాదాల చెంత ప్రజాభూమి తిరుపతి ఎడిషన్ ఘన ప్రారంభం

## జిల్లా ప్రజల గొంతుకగా ముందుకు సాగుతున్న ప్రజాభూమి

### ప్రముఖుల సమక్షంలో విజయదశమి సందర్భంగా పత్రిక ఆవిష్కరణ ఆశీస్సులు, ఆకాంక్షలు
### నిజాయితీ జర్నలిజం మార్గంలో నడుస్తుందని స్పష్టం
### రీజనల్ బ్యూరో ఇంచార్జ్ వల్లిపి విద్యాసాగర్, బ్రాంచ్ మేనేజర్ తురక అమరనాథ్ అధ్వర్యంలో
### నూతన అధ్యయనం మొదలు

**ప్రజాభూమిబ్యూరో – తిరుపతి**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో, శ్రీకాళహస్తి వాయులింగేశ్వర స్వామి దీవెనతో తిరుపతి అలిపిరి శ్రీవారి పాదాల చెంత గురువారం ప్రజాభూమి తిరుపతి జిల్లా ఎడిషన్ ఘనంగా ఆవిష్కరించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యలు, సామాన్యుల ఆవేదన, పక్షపాతం లేని జర్నలిజం లక్ష్యంగా ప్రజాభూమి ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు నెల్లూరు జిల్లాల ప్రజాభూమి రీజనల్ బ్యూరో ఇంచార్జ్ వల్లిపి విద్యాసాగర్, తిరుపతి బ్రాంచ్ మేనేజర్ తురక అమరనాథ్ లు తెలిపారు. ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావడం, వారి సమస్యలను నిర్మొహమాటంగా వెలుగులోకి తేవడం పత్రికల ప్రధాన ధ్యేయమని, ప్రజాభూమి అదే మార్గంలో ముందుకు సాగుతుందని అనంతరం పత్రిక ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా ప్రముఖులు వెల్లడించారు. ప్రజల కోసం ప్రజల గొంతుకగా పత్రిక నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విజయదశమి నాడు తిరుపతి అలిపిరి శ్రీవారి పాదాలు వద్ద మొదలైన పత్రిక ఆవిష్కరణ తిరుపతి జిల్లా పరిధిలోని రాజకీయ ప్రముఖులచే అధికారులచే ఘనంగా ఆవిష్కరణ జరిగింది. ప్రజా భూమి ఆవిష్కరణలో పాలుపంచుకున్న ప్రముఖులలో












































































# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

శనివారం , 4 అక్టోబర్, 2025


## నేటి బాలలే రేపటి పౌరులు

**జనసేన కాజులూరు మండల యువత అధ్యక్షులు శివకృష్ణ.**

**చిన్నారులతో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**



ప్రజాభూమి,కాజులూరు.

నేటి బాలలే రేపటి తరానికి పౌరులని, చదువు ద్వారానే సమాజాన్ని ప్రభావితం చేయగలమని కాజులూరు మండలం జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ అన్నారు. ఈమేకు మహాత్మ గాంధీ 156 వ జయంతి సందర్భంగా కాజులూరు మండలం శీల గ్రామంలో శివకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 27 సంవత్సరాలు నుండి దిగ్విజయంగా ఈజయంతివేడుకలు నిర్వహిస్తూ 28వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం జరిగిందని తెలిపారు. తొలుత మాదవరపు భూసి ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టగా అనంతరం అబ్బుస్వామి, ప్రస్తుతం తన ఆద్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పిల్లలందరూ అందరూ చదువుకోవడం ద్వారానే ఈ సమాజాన్ని మార్చగలమని, మహాత్మా గాంధీ లాంటి వారు కూడా లండన్ లో బాగా చదువుకుని బ్రిటిష్ సామ్రాజ్యవాదం పోవాలని పోరాడారని సమావేశానికి హాజరైన పలువురు పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన చిన్నారులతో కేక్ కటింగ్ చేయించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాజరైన వారందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో చిట్నీడి సత్తిరాజు మాస్టారు మాధవరపు నానాజీ, వాసిరెడ్డి వీరబాబు, ముమ్మడి గోపయ్య, అరుణ్ కుమార్, రవి,చిట్నీడి వెంకటరమణ, యర్రంశెట్టి శ్రీను, నంది కోళ్ల సతీష్ వాసిరెడ్డి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు

## హాసన్ బాధలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు






ప్రజాభూమి, రామచంద్రపురం

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసన్ గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన గాంధీ జయంతి సందర్భంగా సాధారణ గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి,డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చించారు.గ్రామస్థులు, సిబ్బంది కలిసి ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ నినాదంతో ఆత్మ నిర్భల్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం నిర్వహించి,పారిశుధ్యంలో గ్రామానికి విశిష్ఠ సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను సర్పంచ్,వార్డ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,వి.ఆర్.ఓ నరహరశెట్టి సత్తిబాబు తదితరులు కలసి వారిని దుషాలువాతో సత్కరించారు.వారికి నిత్యవసర సరుకులు అందజేసి వారి సేవలను సర్పంచ్ కొనియాడారు.తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని,సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని గ్రామస్థులను సర్పంచ్ కోరారు.గ్రామములో మొక్కలను నాటి వనమును ఏర్పాటు చేశారు.తగ్గిన జీఎస్టీపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు, గొల్ల పళ్ళపద్మరాజు,పంచాయతీ, రెవిన్యూ,అంగన్వాడీ,ఆరోగ్య సిబ్బంది,వార్డు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్య తరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పేద మధ్య తరగతి వర్గాలకు ఎన్డీయే ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జిఎస్టీ 2.ఓ ను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ నినాదంతో ముద్రించిన కరపత్రాలను స్థానిక 25వ డివిజన్‌లోని వ్యాపారులు, ప్రజలకు అందించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు , గన్ని కృష్ణ , యర్రా వేణు గోపాల రాయుడు , కాశీ నవీన్ కుమార్ , దొండపాటి సత్యంబాబు , అత్తి సత్యనారాయణ , మజ్జి రాంబాబు ౧, బుడ్డిగ రాధా , వర్రే శ్రీనివాసరావు , వై శ్రీను , రెడ్డి మణేశ్వరరావు , కురగంటి సతీష్, అడబాల రామకృష్ణ తదితర నాయకులు సదరు డివిజన్‌లోని షాపులు, ప్రజల వద్దకు వెళ్లి సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ కర పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 కింద అనేకమైన స్లాబ్స్ ఏద్కెతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి ఏద్కెతే గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. అలాగే ఇళ్లల్లో పిల్లలు వాడే ఎరేజర్స్ గాని పెన్సిల్స్ కానీ టాక్సే లేదన్నారు. జిఎస్టీ 2.0 ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15,000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ గారు తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తూ ఉన్నారని అన్నారు. వాహన మిత్ర ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ కి రూ. 15000 అందనున్నాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. అందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. డివిజన్ ఇన్‌ఛార్జ్ తవ్వా రాజా పర్యవేక్షణలో, డివిజన్ ప్రెసిడెంట్ ముద్రగడ జయరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నందు, అర్లపల్లి బబ్లు, శెట్టి జగదీష్, కడలి రామకృష్ణ, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి, దాస్యం ప్రసాద్, అక్కిరెడ్డి ప్రసాద్, దుర్గ, చాపల చిన్నరాజు, గౌతమి, కురగంటి త్రినాథ్,అమీర్ రాజా, గుత్తుల సత్యనారాయణ, ఆడారి లక్ష్మీ నారాయణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడికి ప్రోత్సాహం

**- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రత్యేక వ్యవసాయ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రకృతి వ్యవసాయంలో కూడా అధిక దిగుబడులు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని ఆమె అధికారులు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్లో వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు, ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి పంటలో ఇప్పటివరకు 99.24 శాతం ఇ-పంట నమోదు జరగగా, మొత్తం అన్ని పంటలు కలిపి 71.54 శాతం నమోదు పూర్తయిందని. అక్టోబర్ 30 వరకు ఇ-పంట నమోదు గడువు ఉన్నందున, అప్పటివరకు 100 శాతం నమోదు పూర్తి చేయాలని సూచించారు. రైతులు వరి పంటలో కృత్రిమ ఎరువులు తగ్గించి సహజ పద్ధతులు అవలంబిస్తే అధిక దిగుబడి సాధ్యమవుతుందని, ఆ అవగాహనను క్షేత్ర స్థాయిలో రైతులకు కల్పించాలని సూచించారు.ఖరీఫ్%-%రబీ సీజన్ల మధ్యలో పచ్చిరొట్ట పంటలు వేసి భూమికి పోషకాలు అందేలా చేయడం వల్ల ఎరువుల వాడకం తగ్గుతుందని, అలాగే కలుపు మందుల వినియోగం కూడా తగ్గుతుందని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను గుర్తించి, రాయితీపై వ్యవసాయ డ్రోన్లు అందించడం ద్వారా వారికి ఉపాధి కల్పించాలని కలెక్టర్ సూచించారు. సిసిఆర్సి కార్డులు కలిగిన ప్రతి కౌలు రైతుకు వ్యవసాయ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని గుర్తించి ఆ గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయాలని అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే రబీ సీజన్‌లో రైతులు ఎంత మేర యూరియా అవసరమో అంత మేరకే తీసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అక్టోబర్ నుండి మార్చి వరకు 52,532 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని వ్యవసాయ అధికారులు వివరించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, డిపిఎం (ఎం ఎఫ్) బి తాతా రావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోటమి ప్రభుత్వం చేపడుతున్న జీఎస్టీ సంస్కరణలు సామాన్య ప్రజలకు మేలు చేకూరుతుంది

**రాజమండ్రి రూరల్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి.**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం రూరల్



రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి శుక్రవారం పిడింగొయ్యే గ్రామంలో "సూర్య జి ఎస్ టి సూపర్ సేవింగ్స్" పై ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న జి ఎస్ టి సంస్కరణలు సామాన్య ప్రజలకు మేలు చేసే విధంగా అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రజలకు తక్కువ ధరల్లో సరుకులు లభించడమే కాకుండా, వ్యాపారులకు సౌలభ్యం కలుగుతోందని ఆయన వివరించారు. పారదర్శక పన్ను విధానంతో ప్రభుత్వ ఆదాయాలు పెరగడం, ఆ నిధులు దేశ , రాష్ట్ర, గ్రామం అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేస్తున్న ఈ సందర్భంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా నిజాయితీగా పన్నులు చెల్లించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ఎస్. ఆర్మ్‌స్ట్రాంగ్, రూరల్ మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పుష్కర పనుల అంచనాలను సహేతుకంగా రూపొందించండి

**తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి-నగరపాలక సంస్థ అధికారులతో సమీక్ష**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



గోదావరి పుష్కరాలు – 2027 నిర్వహణకు సంబంధించి నగరపాలక సంస్థ తరపున ప్రతిపాదనలను సహేతుకంగా రూపొందించి నివేదించాలని జిల్లా కలెక్టర్, కమిషనర్(ఎఫ్ .ఏ సి ) కీర్తి చేకూరి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. తొలుత 21 రహదారుల విస్తరణకు సంబంధించి రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ముందుగా కోరుకొండ రోడ్డు, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు, మోరంపూడి జంక్షన్ నుంచి శ్యామలా టాకీస్ వరకు రహదారి విస్తరణ పనులను చేపట్టవలసిన ఆవశ్యకత ఉందన్నారు. మంచినీటి సరఫరాకు సంబంధించి ప్రతీరోజు పరీక్షలు చేయాలని.. అలాగే ప్రైవేట్ వాటర్ ప్లాంట్ ల వద్ద కూడా టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పుష్కర పనులపై సమీక్షించారు. క్రౌడ్ మేనేజ్మెంట్, ఘాట్ల అభివృద్ధి, ట్రాఫిక్ మళ్లింపు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై సమావేశంలో చర్చించారు. కేవలం పుష్కరాల పేరుతో తాత్కాలిక ఏర్పాట్లు చేయకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీర్ఘకాలిక విధానంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పన, పర్యాటకంగా నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత పుష్కరాల దృష్ట్యా.. ఈసారి భక్తులకు సరిపడా వసతి సదుపాయాల కోసం పాఠశాలలు, కళ్యాణ మండపాలు, హొటళ్లు, గెస్ట్ హౌస్ లు చూడాలన్నారు. అలాగే ప్రతి పుష్కర ఘాట్ వద్ద పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, సీపీఓ(రుడా)జీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఈఈలు మదర్సా అలీ, మాధవి, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో 11,915 మంది ఆటో డ్రైవర్లకు రూ.17 కోట్ల 87 లక్షల ఆర్థిక సహాయం

**- జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్లు సేవలో" పథకం కింద తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 11,915 మంది ఆటో డ్రైవర్లు లబ్ధి పొందనున్నారని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడుతూ, మొత్తం రూ.17,87,25,000 మేర ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి ప్రారంభించి ఆటో డ్రైవర్లు ఖాతాలో జమ చెయ్యడం జరుగుతోందని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా స్థాయి కార్యక్రమం నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు, ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

**నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు:**

రాజానగరం నియోజకవర్గం 1862 మంది (రూ.2,79,30,000), జగ్గంపేట (గోకవరం మండలం) 434 మంది (రూ.65,10,000), రాజమహేంద్రవరం రూరల్ 2490 మంది (రూ.3,73,50,000), రాజమహేంద్రవరం అర్బన్ 2574 మంది (రూ.3,86,10,000), అనపార్థి 741 మంది (రూ.1,11,15,000), కోవ్వూరు 1336 మంది (రూ.2,00,40,000), నిడదవోలు 1493 మంది (రూ.2,23,95,000), ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు గోపాలపురం 985 మంది (రూ.1,47,75,000). ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు

## ప్రసాద్ ఆదిత్య మల్టీప్లెక్స్‌ని క్షుణ్ణంగా పరిశీలించినఇంచార్జ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఏవీ అప్పారావు రోడ్డులో నూతనంగా నిర్మించబడిన ప్రసాద్ ఆదిత్య మల్టీప్లెక్స్ను శుక్రవారం జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ ఏ సి) కీర్తి చేకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా భవనం ప్లాన్ ప్రకారం నిర్మించబడిందో లేదో, భవన నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు పాటించ బడుతున్నాయో అని సమగ్రంగా తనిఖీ చేశారు.అందరికి భద్రత, భవన నిర్మాణ స్థిరత్వం, ఇతర అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కఠిన సూచనలు చేశారు. భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసే ముందు అన్ని నియమాలు, నిబంధనలు పూర్తిగా పరిశీలిం చాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్శనలో సిటీ ప్లానర్ జి. కోటయ్య, సీపీఓ (రుడా) జీ.వీఎస్.ఎన్. మూర్తి, మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

## నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో హాజరు కావాల్సిందే

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ శుక్రవారం నుండి నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-1 కార్యాలయం కలరా హాస్పిటల్, నందు సర్కిల్-1 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 3 కేసులపై విచారణ జరిపి వారికి 630/- రూపాయలు జరిమానా విధించారు.మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మాట్లాడుతూ, రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్1 అన్నపూర్ణ సోమరాజు, శ్రీధర్ శానిటరీ సూపర్వైజర్స్, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఆనంద్ కృపాల్ .కృష్ణ , శామ్యూల్ పాల్గొన్నారు.


## జీఎస్టీ 2.0 పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఆచార్య రంగా నగర్ ప్రాంతం పర్యటించి జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమం లో పాల్గొని అక్కడున్న ప్రజలకు కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు, భగత్ సింగ్ నగర్ రోడ్డు, జీవిస్ రాజు రోడ్డు, అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్, డాబాకోట్లు సెంటర్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 15 వేల రూపాయల వరకు ఆదా చేసే అవకాశం ఉందని, వ్యాపారులకు అమ్మకాలు పెరుగుదల ఉంటుందని, దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు వర్తిస్తాయని రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ 0% లేదా ఐదు శాతం, ప్రధానంగా రెండు పన్నుల స్లాబ్లు మాత్రమే ఉన్నాయి అని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) ఇంచార్జ్ మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, సిడిఓ 3 ఉమామహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## 4వతేదీన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరులో పర్యటన...



ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈనెల 4వ తేదీ ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు కొటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొంటారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677